

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :189 | బుధవారం నవంబర్ 04, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

నిరసనలంటూ అక్కడే కూర్చుంటే ఎలా..?

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



- నిరసనల పేరిట ప్రాంతాలను శాశ్వతంగా ఆక్రమించలేరు.
- నిరసనలకు సమయ పరిమితి ఉండాలి: సుప్రీంకోర్టు.

2లో

- ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉంది.
- రైతులు, న్యాయవాదుల నిరసనలకూ అవకాశం కల్పించాలి.
- నిరసనల పరిణామాలకు నిర్వాహకులదే బాధ్యత.
- నిరసనలతో వ్యాపార కార్యకలాపాలకు అంతరాయం.

గోల్‌కీపర్‌ను ఢీకొని..

మైదానంలో కుప్పకూలి..

ఫుట్‌బాలర్ మృతి



2లో

స్పెయిన్‌లోని ఫుట్‌బాల్ క్లబ్ మ్యాచ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మైదానంలో గోల్‌కీపర్‌ను బలంగా ఢీకొనడంతో ఓ 30 ఏళ్ల ఫుట్‌బాలర్ అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయాడు. సీడీ టెనెరిఫ్, ఎఫ్‌సీ ఆండోరా క్లబ్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. స్పెయిన్ లోని ఎస్టాడియో మైదానంలో సోమవారం ఈ మ్యాచ్ జరిగింది. ఇరు జట్లు 2-2 స్కోర్‌తో సమానంగా ఉన్నప్పుడు టెనెరిఫ్ క్లబ్ ఆటగాడు జీసస్ డి మిగెల్ (30) బంతిని ఛేజ్ చేసుకుంటూ

కొనసాగిన బుల్ జోష్..

సెన్సెక్స్ 1200 పాయింట్ల పైకి



- భారీ లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు.
- సెన్సెక్స్ 1,225 పాయింట్లు వృద్ధి.
- 76,917.85 వద్ద ముగిసిన సెన్సెక్స్.
- నిఫ్టీ 370 పాయింట్లు పెరిగి 23,810కు చేరిక.
- వరుసగా నాలుగో సెషన్‌లోనూ సూచీల జోరు.

దేశీయ మార్కెట్ సూచీలు మంగళవారమూ భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టడం, ఎల్‌టీసీజీ ట్యాక్స్ మినహాయింపు ఉంటుందన్న అంచనాలతో మార్కెట్ సెంటిమెంట్ బలపడింది. దీనికితోడు మన ఈక్విటీల్లోకి విదేశీ నిధుల ప్రవాహం కొనసాగడమూ కలిసొచ్చింది. సూచీలు 1 శాతానికి పైగా లాభపడ్డాయి. వరుసగా నాలుగో సెషన్‌లోనూ సూచీలు రాణించాయి. సెన్సెక్స్ 1200 పాయింట్ల పైకి ఎగబాకగా.. నిఫ్టీ 23,800 మార్కును 2లో దాటింది.

సెన్సెక్స్ ఉదయం 76,288.65 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,692.78) లాభాల్లో ప్రారంభమై.. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. చివరికి ఇంట్రాడే గరిష్ఠాల వద్ద 1225.07 పాయింట్లు ఎగబాకి 76,917.85 వద్ద ముగిసింది. నిఫ్టీ 370.05 పాయింట్లు పెరిగి 23,810.85 వద్ద స్థిరపడింది.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఈ - లాటరీ ప్రారంభం

- నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో 4 నియోజకవర్గాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఈ - లాటరీ ప్రారంభించిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలి

1. తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై మహారాష్ట్రతో చర్చలు జరపాలి.
2. ముంపు వివరాలతో సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్.
3. గత ఒప్పందాలు, పత్రాలను మహారాష్ట్రకు అందించాలి.
4. ముంపు భూములకు పరిహారం చెల్లించేందుకు సిద్ధం.
5. పరిహారం నిధులు జాయింట్ అకౌంట్‌లో జమ.
6. మహారాష్ట్ర సర్వేలకు అభ్యంతరం లేదు.
7. అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలి.
8. అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు.



తుమ్మిడిహట్టి బ్యారేజ్ పైన మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని వారికి సూచించారు. ఇప్పటికే చేసుకున్న ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్రకు అందజేయాలని సీఎం స్పష్టం చేశారు.

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మిడిహట్టి పైన అధికారులతో సమీక్ష జరిపారు. మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, ఇతర అంశాలపైన అధికారులకు ముఖ్యమంత్రి పలు 2లో



ఎన్నికల కంటే ప్రజల ప్రాణాలకే తొలి ప్రాధాన్యం:

అమరావతి: ఎన్నికల కంటే ప్రజల ప్రాణాలకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మురసు తుపాను పరిస్థితిపై సమీక్ష సందర్భంగా సీఎం మాట్లాడారు. ప్రజల బాధలను తొలగించగలిగితే ఎన్నికల్లో ఫలితాలు వాటంతట అవే వస్తాయని తాను నమ్ముతానని అన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు గడువు పెంపు

హైదరాబాద్: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు గడువు పొడిగిస్తున్నట్లు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ నిలిచిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నామినేషన్ల చివరి రోజు వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 25న ముసాయిదా ఓటర్ల జాబితా వెలువరిస్తామని.. ఆ రోజు నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు.



క్షేత్రస్థాయి పాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- పెండింగ్ సమస్యల పరిష్కారం.. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ



2లో

ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతోపాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపడం, క్షేత్రస్థాయి పాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం

కాంగ్రెస్ సామాన్యుల ప్రభుత్వం..

ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం: మంత్రి సీతక్క

సర్వోత్తం రెడ్డికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చాం.. ఆశీర్వదించి గెలిపించండి -- మంత్రి సీతక్క



2లో

పురపోరులో కూటమి జైత్రయాత్ర



2లో

ఏలో జరిగిన పుర పోరు లో కూటమి అభ్యర్థులు సత్తా చాటారు. జగన్ సొంత నియోజకవర్గం కడప జిల్లా పులివెందులలోనూ తెదేపా జెండా రెపరెపలాడింది. తిరుపతి తెదేపా మేయర్ అభ్యర్థి మన్నె శ్రీనివాస ప్రసాద్, చిత్తూరు మేయర్ అభ్యర్థి కఠారి హేమలత, గుంటూరు మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ ఘన విజయం సాధించారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

చైనా విజయం మనకు చెబుతున్నదేమిటి?

ఇరవయ్యో శతాబ్ది రెండు మహాయుద్ధాల మధ్యకాలంలో (1919--39) మూడు రకాల ప్రభుత్వ వ్యవస్థలు ప్రపంచ ఆధిపత్యం కోసం పోటీపడ్డాయి. జర్మనీలో హిట్లర్, ఇటలీలో ముస్సోలినీ ఫాసిస్ట్ సమాజాల్ని నిర్మించారు. స్వల్పకాలంలోనే నివ్వెరపరిచే ప్రగతిని సాధించారు. పూర్వ వైభవాన్ని సాధించిన జర్మనీలో ద్రవ్యోల్బణం పూర్తి నియంత్రణలోకి వచ్చింది. మౌలిక వసతులు భారీగా విస్తరించాయి. పనిచేయగల వారందరికీ ఉపాధి అవకాశాలు లభించాయి. సైనిక పాటవం తేరిపార చూడలేని స్థాయికి పెరిగింది. జాతీయతా భావం తిరిగి ప్రజలను ఉద్విగ్న పరచసాగింది. కమ్యూనిజానికి కేంద్రబిందువుగా నిలిచిన సోవియట్ యూనియన్... మౌలిక వసతులను పెద్దఎత్తున నిర్మించటం, సమష్టి సంపద సృష్టి కార్యక్రమాలు, సైనికీకరణ, క్షిపణి, వైజ్ఞానిక సామర్థ్యాలు, విద్య, ప్రజల నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తేవటం వంటి మార్గాల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేసింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఉదార ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక పోటీ, వినియోగదారులకు ఎంపిక స్వేచ్ఛ, మార్కెట్ క్యాపిటలిజం మార్గాన్ని కొనసాగించాయి. ఆ క్షణాన ఫాసిజం అజేయమైన శక్తిగా ప్రపంచానికి కనిపించింది.

ఫాసిజం చిత్తుగా ఓడిపోవటంతో రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. అమెరికా ప్రపంచ ఆర్థిక, సైనిక సూపర్ పవర్‌గా ఆవిర్భవించింది. బ్రిటన్ తన రవి అస్తమించని సామ్రాజ్యాన్ని, ప్రపంచ రాజకీయాల్లో పలుకుబడిని కోల్పోయింది. ఫాసిజంను ఓడించటంలో, నిలువరించటంలో వీరోచిత పోరాటం, అసమాన త్యాగాలు చేసిన దేశంగా సోవియట్ యూనియన్ అమెరికా గుత్తాధిపత్యానికి ఏకైక సవాలుదారుగా నిలిచింది. మరోవంక, తన కమ్యూనిస్టు విప్లవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేయాలన్న లక్ష్యంతో సోవియట్ యూనియన్ ప్రారంభించిన అంతర్జాతీయ కమ్యూనిజం కార్యక్రమాన్ని నిలువరించే ఏకైక శక్తిగా అమెరికా మోహరించింది. దీంతో ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది. దేశాల మధ్య పోరాటంగా కాకుండా.. మానవ ఆకాంక్షల్ని ఏ రాజకీయ వ్యవస్థ మెరుగ్గా నెరవేర్చగలుగుతుంది? సోవియట్ కమ్యూనిజమా, అమెరికా స్వేచ్ఛా మార్కెట్ క్యాపిటలిజమా? అనే వాదోపవాదాలు వివిధ దేశాలు, రంగాలకు విస్తరించాయి. 1959లో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కృశ్చేవ్, అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్‌ల మధ్య జరిగిన సుప్రసిద్ధ వంటింటి సంవాదం (కిచెన్ డిబేట్) అంతా "ఏ వ్యవస్థ వల్ల అభివృద్ధి జరిగింది, ఏది నిలదొక్కుకుంటుంది?' అన్న విషయం చుట్టూ తిరిగింది.

చివరికి, రాజుగారి గంగాళంలో పాలు పోసిన తరహాలో గుంపులో గోవిందం పనిసంస్కృతి, రాజ్యవ్యవస్థ గుత్తాధిపత్యం సోవియట్ ప్రజల జీవితాలను ఎలా దుర్భరం చేశాయో ప్రపంచానికి వెల్లడైంది. 1991 పరిణామాలతో పాశ్చాత్య దేశాలు ఈ సైద్ధాంతిక పోరాటంలో విజయం సాధించాయనే అభిప్రాయం ఏర్పడింది. తూర్పు జర్మన్ల పదఘట్టనలే ఓట్లుగా మారి బెర్లిన్ గోడ గత కాలపు చిహ్నంగా మిగిలిపోయింది. గోడకు పేర్చిన ఇటుకలు మ్యూజియం వస్తువులయ్యాయి. దేశం తర్వాత దేశం కమ్యూనిస్టు నియంతృత్వాలపై తిరుగుబాటు చేయటంతో ఇనుప తెర కాస్తా పేకమేడలా కూలిపోయింది. చివరికి, అనూహ్యరీతిలో సోవియట్ యూనియన్ తనను తాను రద్దు చేసుకుంది. ఒక్క తుపాకీ గుండు కూడా పేలకుండా డిసెంబర్ 26, 1991న ఆ చారిత్రక పతనం సంభవించింది. కమ్యూనిజం నామమాత్రమవటంతో పాశ్చాత్య ప్రభుత్వ నమూనా అజేయమన్న అభిప్రాయం కలిగింది.

1945 నుంచి 2010 వరకు చాలా ఏళ్లపాటు ఉదార ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా మార్కెట్లు, పెట్టుబడిదారీ వ్యవస్థ చెట్టాపట్టాలుగా సాగాయి. సంపద సృష్టిలో ఈ సమీకరణ పైచేయి కూడా అనివార్యమన్నట్లు కొనసాగింది. ఆ విశ్వాసాన్నే ప్రచ్ఛన్న యుద్ధం తర్వాత సుప్రసిద్ధ రాజకీయ ఆర్థికవేత్త ఫ్రాన్సిస్ ఫుకుయామ చాలా నిశ్చితంగా వినిపించారు. అయితే, ఇప్పుడు 21వ శతాబ్దంలో చైనా మరో నమూనాను విజయవంతమైనదిగా నిరూపించింది. భౌతిక ప్రగతి, సాంకేతిక ఆవిష్కరణలు, సైనిక పాటవంలో అమెరికాను సైతం ఆత్మరక్షణలోకి నెట్టింది. మావో నమూనా వైఫల్యం తర్వాత డెంగ్ జియావో పింగ్ 1978లో నాలుగు గొప్ప ఆధునిక, సంస్కరణ ప్రక్రియల్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంతో, చైనా అద్భుత ప్రగతి 2001 నుంచి మొదలైంది. ఆ ఏడాది చైనా ప్రపంచ వాణిజ్య సంస్థలోకి ప్రవేశించటం ఇందుకు దోహదం చేసింది. 2010 నాటికి చైనా ప్రపంచంలోనే వస్తు తయారీ రంగంలో అగ్రస్థానం సాధించింది. ఎగుమతుల్ని ఇబ్బడిముబ్బడిగా చేసింది. ఏ దేశంలో, ఏ విభాగంలో, ఏ మారుమూల ప్రాంతంలో చూసినా చైనా వస్తువులే.

2025 వచ్చేసరికి గణాంకాలు చైనా బలిమిని ఇంకా స్పష్టంగా చాటాయి. ఇప్పుడు ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తుల రంగంలో చైనా వాటా 35 శాతానికి పెరిగింది. తయారీ రంగంలో ఎగుమతులు 20 శాతానికి చేరాయి. మొత్తం అంతర్జాతీయ వాణిజ్యంలో 13 శాతం చైనీయులదే. ప్రపంచంలోనే అత్యధిక వాణిజ్య మిగులు 1.2 ట్రిలియన్ డాలర్లు సాధించిన దేశం చైనా. ఉక్కు (53 శాతం), లిథియం ఇయాన్ బ్యాటరీలు (75 శాతం), సౌర పలకలు (80 శాతం), యంత్రాలు, పరికరాలు (33 శాతం), విద్యుత్ ఉపకరణాలు (40 శాతం), అరుదైన ఖనిజాల వెలికితీత (రేర్ ఎర్త్ మైనింగ్) (60 శాతం), అరుదైన ఖనిజాల ప్రాసెసింగ్ (91 శాతం), శాశ్వత అయస్కాంతాలు (94 శాతం), విద్యుత్ వాహనాలు (75 శాతం), లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (95 శాతం), బ్యాటరీ సెల్స్ (80 శాతం), సౌర విద్యుత్తు (40 శాతం), థర్మల్ విద్యుత్తు (53 శాతం), బొగ్గు (58 శాతం), సిమెంట్ (53 శాతం)... మొదలైన వాటికి సంబంధించి ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారుగా నిలిచింది. కళ్లు చెదిరే అంకెలివి. ఉదార ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా మార్కెట్లు, పెట్టుబడిదారీ వ్యవస్థను చైనా నమూనా మెరుగుపరిచిందా? అవుననే అభిప్రాయాన్ని ఆ గణాంకాలు ఎవరిలోనైనా స్థిరపరిస్తే ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ నేపథ్యంలో, గత ఎనిమిది దశాబ్దాల సంప్రదాయ అభిప్రాయాల్ని పాశ్చాత్య ఉదారవాద దేశాలు పునఃసమీక్షించుకోవాలి. చరిత్ర అంతం కాలేదన్నది సుస్పష్టం! ఈ వాస్తవాల నుంచి రెండు ప్రశ్నలు తలెత్తుతాయి. చైనా ఈ స్థాయి విజయాన్ని ఎలా సాధించింది? ఉదార ప్రజాస్వామ్యాలు ఆధిపత్యాన్ని ఎలా కోల్పోయాయి? ఈ రెండు ప్రశ్నల్నీ కొంత పరిశీలిద్దాం.

మొదటిది, చైనా పెరగటం కంటే ముందు.. ఉదారవాద ప్రజాస్వామ్యాలు మాత్రమే అధిక వృద్ధిని, సాటిలేని ఆవిష్కరణల్ని నమోదు చేశాయన్న వాదన సరికాదు. ఈనాటి ఉదార ప్రజాస్వామిక వ్యవస్థలు, ఆ రకమైన పద్ధతులు లేకుండానే దక్షిణ కొరియా, తైవాన్ గణనీయ ప్రగతిని, ఆవిష్కరణల్ని సాధించాయి. కొంతవరకు, సింగపూర్ ప్రగతిని కూడా ప్రజాస్వామిక నమూనాగా చెప్పలేం. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మనీ, జపాన్ సాధించిన గొప్ప ప్రగతి సైతం ప్రజాస్వామ్యం ద్వారా వచ్చినది కాదు. కాబట్టి.. ఆవిష్కరణలు, పోటీ, అభివృద్ధికి తగిన విధానాలు, వాతావరణం ఉదార ప్రజాస్వామ్యం లేకున్నా సాధ్యమని హేతుబద్ధంగా భావించవచ్చు. చైనా ప్రగతి ఇదే విషయాన్ని రుజువు చేస్తుంది.చైనా జీవనశైలి బలమైన కుటుంబ వ్యవస్థ గల ఆసియా సాంస్కృతిక విలువలను అనుసరిస్తున్నది. అలాంటి సమాజంలో పిల్లల ప్రతిభా పాటవాలను వికసింపజేయటానికి అత్యధిక ప్రాధాన్యమిస్తారు. ఇందుకోసం మంచి చదువు, నైపుణ్యాలు, వ్యక్తిగత హక్కుల కన్నా ఉమ్మడి హితానికి పెద్దపీట వేశారు. ఆధునిక సాంకేతికతను, మార్కెట్ ఆర్థిక వ్యవస్థను, స్వేచ్ఛా వాణిజ్యాన్ని అత్యంత సమర్థంగా వినియోగించటం ఈ నమూనాలో భాగం. నాణ్యమైన విద్య, నైపుణ్యాలపై చైనా నిరంతరం దృష్టి కేంద్రీకరించింది. పెద్ద అంశాలు, జాతీయ ప్రాధాన్యం గల విషయాలపై విధాన నిర్ణయాలు పై స్థాయిలో తీసుకున్నా.. వాటి అమలు అత్యధికంగా స్థానిక స్థాయిలోనే జరుగుతుంది. చైనా ప్రభుత్వ వ్యయంలో 54 శాతానికి పైగా స్థానిక ప్రభుత్వాలే నియంత్రిస్తాయి, ఖర్చు చేస్తాయి. ఇది ప్రపంచంలోనే అత్యధిక వాటా! ఒక అర్థవంతమైన విధానంతో, అభివృద్ధి, ఆవిష్కరణలకు దోహదం చేసే పోటీ ఆర్థిక నమూనాకు.. కమ్యూనిస్టు పాలన నుంచి వచ్చే సుస్థిరతను, క్రమశిక్షణను చైనా జోడించింది. తక్షణ రాజకీయ మూల్యం చెల్లించాల్సి ఉంటుందనే భయం లేకుండా దీర్ఘకాల లక్ష్యాలను సాధించే హేతుబద్ధ విధానాలను అనుసరించటానికి చైనా సమాజంపై కమ్యూనిస్టు పార్టీ (సీసీపీ) నియంత్రణ దోహదం చేసిందనటంలో అనుమానం లేదు.నిర్దిష్ట పదవీకాలం తర్వాత ఎన్నికలను ఎదుర్కోక తప్పని ఉదార ప్రజాస్వామ్యంలో... దీర్ఘకాల విధానాన్ని కొనసాగించటం తరచూ ప్రతికూలతగా మారే అవకాశముంది. ప్రజలకు తాత్కాలిక ఉపశమనం, సంతృప్తి కలిగించటం రాజకీయ మనుగడకు కీలకం కావటం ఈ నమూనాలో ప్రస్ఫుటంగా కనిపించే లక్షణం. అది ప్రజాస్వామ్యం తప్పు కాదు. వర్తమాన అవసరాలు, దీర్ఘకాల ప్రయోజనాల మధ్య సమతూకం పాటించే వ్యవస్థీకృత ఏర్పాట్లు చేయకపోవటం మన లోపం.

ఎడిటర్ చైతన్య

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఈ - లాటరీ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ క్యూర్ ఏరియా కి సంబంధించి గోషామహల్ , చాంద్రాయణ గుట్ట, ఎల్బీనగర్, ముషీరాబాద్ నియోజకవర్గాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్లకు ఈ లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపికకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్, హౌసింగ్ ఎండీ గౌతమ్,ఇతర ముఖ్య అధికారులు ఈ - లక్కీ డ్రా విధానం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు 1.కోమల్ అనే మహిళ 2. బచల చైతన్య,3, మధుగుల మమత ,4.గ్యాదరి నందిని,5. చిన్నపగ వీరమణి,6.అమరకీర్తి పేర్లను చదివి వినిపించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌లక్కీ డ్రా ద్వారా ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారికి శుభాకాంక్షలు ప్రజా ప్రభుత్వం లో నియోజకవర్గానికి 5500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగింది.. మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ,రెండవ దశలో 2 వేల ఇళ్లు మంజూరు చేయడం జరిగిందనీ తెలిపారు చాలా వరకు మొదటి దశ ఇల్లు పూర్తయ్యాయి.. ఫేజ్ మ్యానర్ లో వారికి డబ్బులు ఇవ్వడం జరుగుతుందనీ గతంలో ఉపాధి ఒక దగ్గర ఉంటే ఇల్లు ఒక దగ్గర ఉండేది.. అక్కడ నిర్మించిన ఇళ్లలో ఉండే పరిస్థితి లేకుండే..అలాంటి పరిస్థితి రావద్దని ఉపాధి ఎక్కడ ఉంటే ఇల్లు అక్కడే ఉండాలని నిర్ణయించాం.. అని తెలిపారు గుడిసెలు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో, పార్టీ, కుల, మత సంబంధం లేకుండా అందరికీ ఈ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. మధ్యలో కట్టుకొని ఆపుకున్న వారికి, కొత్తగా ఇళ్లు లేని పేదలకు ఇవి వర్తిస్తాయి.అర్బన్ ప్రాంతాల్లో ల్యాండ్ అవైలబిలిటీ సమస్య మరియు కన్స్ట్రక్షన్ కాస్ట్ తేడా కారణంగా, నియోజకవర్గాల్లోనే స్థలాలు ఉన్నవారికే ఆ స్థలంలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.అర్హులైన పేదలందరికీ, ముఖ్యంగా సొంత స్థలం ఉండి ఇళ్లు కట్టుకోవాలనుకునే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అని పేర్కొన్నారు హైదరాబాద్ లో స్థలాలు లేకపోవడం వల్ల ముఖ్యమంత్రి గారు అత్యంత విలువైన స్థలాన్ని ఇచ్చి అత్యాధునిక ఇల్లు నిర్మించడం జరుగుతుందిఅప్లికేషన్ తర్వాత 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లు లాటరీ జరుగుతుంది..ఈరోజు 4 నియోజకవర్గాలకు సంబంధించి గోషామహల్ చాంద్రాయణ గుట్ట ఎల్బీనగర్ ముషీరాబాద్ నియోజవర్గాలకు డ్రా తీయడం జరుగుతుందన్నారు త్వరలోనే ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరుగుతుంది.ఆర్టీసీ విలువైన స్థలాలు కూడా ఇందిరమ్మ ఇల్లు కి కేటాయించడం జరిగింది..ప్రభుత్వ స్థలాలను సేకరిస్తున్నాం.. అన్నారు అర్హత ఉన్న వారు రేషన్ కార్డులు లేని వారిని ప్రభుత్వం అందిస్తుంది.. కొత్త వారు పేర్లు నమోదు చేసుకోవాలనీ ఆరోగ్య శ్రీ 5-10 లక్షలకు పెంచుకున్నాం..సున్నా వడ్డీ బుణాలు అందిస్తున్నాం.. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం. అని హైదరాబాద్ లో మహిళా సంఘాలు సభ్యత్వం తక్కువగా ఉంది..మహిళలు మహిళా సంఘాల్లో చేరాలి.ూ1 కింద స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి కూడా త్వరలోనే ఇల్లు మంజూరు చేస్తాం..వారు 2 వేల మంది ఉన్నారనీ గుర్తు చేశారు

పురపోరులో కూటమి జైత్రయాత్ర

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కడప, మచిలీపట్నం కార్పొరేషన్‌లలో కూటమి అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో నందికొట్కూరు మున్సిపాలిటీలో మాత్రమే వైకాపా గెలుపొందింది. ఆదోనిలో జనసేన రెబల్ స్వప్న విజయం సాధించారు. ప్రస్తుతం ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

కూటమి అభ్యర్థులు గెలుపొందిన మున్సిపాలిటీలు ఇవే..

తెదేపా: నర్సీపట్నం, పలాస, ఇచ్ఛాపురం, పెద్దాపురం, కొవ్వూరు, మండపేట, ఆకివీడు, నూజివీడు, జగ్గయ్యపేట, జంగారెడ్డిగూడెం, ఉయ్యూరు, నందిగామ, జగ్గయ్యపేట, కొండపల్లి, గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, రేపల్లె, కనిగిరి, ఆత్మకూరు(నెల్లూరు), ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు(నంద్యాల), కళ్యాణదుర్గం, తాడిపత్రి, గుత్తి, పెనుకొండ, కమలాపురం, రాజంపేట, ప్రొద్దుటూరు, బద్వేల్, మైదుకూరు, మదనపల్లి, పుంగనూరు, రాయచోటి, వెంకటగిరి, సూళ్లూరుపేట, పలమనేరు, కుప్పం, నగరి, పులివెందుల

జనసేన: గొల్లప్రోలు, తుని, సామర్లకోట, పిఠాపురం, ముమ్ముడివరం, అమలాపురం, నిడదవోలు, నర్సాపూర్, పెడన, తిరువూరు, తెనాలి, దర్శి, మడకశిర, పుట్టపర్తి

భాజపా: గూడూరు(కర్నూలు), ఎర్రగుంట్ల, ఎలమంచిలి

ఎన్నికల కంటే ప్రజల ప్రాణాలకే తొలి ప్రాధాన్యం:

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు సుపరిపాలన అందించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమాన్ని సమర్థంగా అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు బుధవారం కూడా క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లనున్నట్లు చెప్పారు. బుడమేరు విషయంలో ఎలాంటి ప్రమాదం లేదని, వదంతులు నమ్మి ఆందోళన చెందవద్దని చంద్రబాబు స్పష్టం చేశారు.

అర్నబ్, మురసు తుపాన్లతో పాటు ఎల్‌నినో ప్రభావం కూడా రాష్ట్రాన్ని వెంటాడుతోందని సీఎం తెలిపారు. మూడు సమస్యలు ఒకేసారి ఎదురుకావడం ఇదే తొలిసారి కావచ్చని అభిప్రాయపడ్డారు. తుపాన్ల ప్రభావంతో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 27 శాతం లోటు వర్షపాతం ఉందని తెలిపారు. రెస్క్యూ, రిలీఫ్, రిహాబిలిటేషన్ కార్యక్రమాలపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని చెప్పారు. తుపాన్ల కారణంగా 4,095 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని, 548 సబ్‌స్టేషన్లలో సరఫరా నిలిచిపోయిందని ముఖ్యమంత్రి వివరించారు.

కాంగ్రెస్ సామాన్యుల ప్రభుత్వం..

ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం: మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. నిరుద్యోగులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డిని ఆశీర్వదించి మండలికి పంపాలని ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు, ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. చదువు, సంస్కారం కలిగి, ప్రతి ఒక్కరినీ గౌరవించే వ్యక్తిత్వం ఉన్న సర్వోత్తం రెడ్డిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేశారని పేర్కొన్నారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ ఆయన ఎంతో నిరాడంబరంగా ఉంటారని, తండ్రి, పెద్దనాన్న మంత్రులుగా పనిచేసినా ఏనాడూ అధికారం చెలాయించలేదని అన్నారు. వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిందని, అందుకే ఈసారి సర్వోత్తం రెడ్డికి పార్టీ అవకాశం కల్పించిందని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి తెలిపారు. కారుణ్య నియామకాలు చేపట్టామని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రతి నెల మొదటి రోజే జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. పెండింగ్ బకాయిలను నెలకు రూ.1,000 కోట్ల చొప్పున చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఇప్పటికే రూ.4,500 కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. కొత్త నిబంధనల పేరుతో ప్రస్తుతం కొనసాగుతున్న పాఠశాలలు, కళాశాలలను ఇబ్బందులకు గురిచేయడం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒక టీంగా పనిచేస్తూ ప్రతి హామీని అమలు చేస్తుందని అన్నారు.

కొనసాగిన బుల్ జోష్.. సెన్సెక్స్ 1200 పాయింట్ల పైకి

మొదటిపేజీ తరువాయి

సెన్సెక్స్ 30లో పవర్‌గ్రిడ్, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, టాటాస్టీల్, ట్రెంట్ కంపెనీల షేర్లు తప్ప మిగతా కంపెనీల షేర్లన్నీ లాభపడ్డాయి. ముఖ్యంగా హిందుస్థాన్ యునిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 105.56 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 3,906.19 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

ఎస్‌బీఐ లాభం రూ.23,038 కోట్లు.. ఏడాదిలో 14 శాతం వృద్ధి

కారణాలివీ..

దేశీయ మార్కెట్‌లోకి విదేశీ పెట్టుబడిదార్లను ఆకర్షించడానికి, భారత మ్యూచువల్ ఫండ్‌లకు ఊరట కల్పించేందుకు ఈక్విటీ ప్రతిఫలాలపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను (ఎల్‌టీసీజీ) రద్దు చేయాలని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ.. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. వీటిని పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పడం విదేశీ మదుపర్లలో ఉత్సాహాన్ని నింపింది.

అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 105 డాలర్ల వద్ద కొనసాగుతోంది. క్రితం రోజుతో పోలిస్తే ధర స్వల్పంగా పెరిగినప్పటికీ.. ఇటీవలి కాలంలో రికార్డు స్థాయి రేట్లతో పోలిస్తే ధరలు దిగిరావడం మార్కెట్‌కు కలిసొచ్చింది.

భారత ఈక్విటీల్లో విదేశీ సంస్థాగత మదుపర్ల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. సోమవారం కూడా రూ.3,115 కోట్ల మేర నిధులను మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టారు. దీనికితోడు డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పుంజుకోవడం, కార్పొరేట్ కంపెనీల సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలు మెరుగ్గా రావడం సూచీలకు కలిసొచ్చింది.

నిరసనలంటూ అక్కడే కూర్చుంటే ఎలా..?: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

పండగ సీజన్‌లో దిల్లీలో నిరసనలు చేపట్టవద్దంటూ విపక్షాలు, ఇతర గ్రూప్‌లకు వ్యాపార సంఘాలు విజ్ఞప్తి చేస్తోన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనల పేరిట ఎవరూ కూడా ఏ ప్రాంతాన్ని నిరవధికంగా ఆక్రమించుకోవడం వీలుకాదని స్పష్టం చేసింది. ఆందోళనల కోసం కేటాయించిన అధికారిక ప్రదేశాలకూ ఒక సమయ పరిమితి ఉండాలని పేర్కొంది .

"మీరు ఒక ప్రదేశాన్ని శాశ్వతంగా ఆక్రమించుకోవడం వీలుకాదు. ఎప్పటికీ మీ అధీనంలోనే ఉంచుకోలేరు. ఇతర అంశాలపై నిరసనలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. రైతులు, న్యాయవాదులు ఎక్కడికి వెళ్తారు..? ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉంది" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. నిరసనలకు పిలుపునిచ్చేవారే.. తర్వాత జరిగే ఎలాంటి పరిణామాలకైనా బాధ్యత వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. జులై 20న చేపట్టిన నిరసనకు కేవలం ఒక్కరోజు మాత్రమే అనుమతి ఇచ్చారని, కానీ నిరసనకారులు ఆ ప్రాంతాన్ని ఆక్రమించి, పార్లమెంట్ వరకు మార్చ్ చేశారని మెహతా న్యాయస్థానానికి తెలియజేశారు .

వ్యాపార సంఘాల తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. దేశ రాజధానిలో నిరసనల వల్ల కలుగుతోన్న అంతరాయంపై ఆందోళన వ్యక్తంచేశారు. వాణిజ్య కార్యలాపాలపై వాటి ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపారులు నష్టపోతున్నారని, రానున్న రెండు నెలల పాటు నిరసనలపై ఆంక్షలు విధించాలని కోరారు. ఈ వాదనల అనంతరం సుప్రీంకోర్టు .. కేంద్ర ప్రభుత్వంతోపాటు, సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేసింది.

గోల్‌కీపర్‌ను ఢీకొని.. మైదానంలో కుప్పకూలి.. ఫుట్‌బాలర్ మృతి

మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో గోల్ పోస్ట్ వద్ద ఉన్న ఆండోరా జట్టు గోల్ కీపర్ జీసస్ ఓనో బంతిని ఆపేందుకు పెనాల్టీ ఏరియా వద్దకు దూసుకొచ్చాడు. ఈ క్రమంలో ఫుట్‌బాలర్ మిగెల్ ఛాతీకి గోల్‌కీపర్ ఓనో మోకాలు బలంగా తగిలింది.

దీంతో మిగెల్ నొప్పితో విలవిల్లాడుతూ పిచ్‌పై కుప్పకూలాడు. ఆ వెంటనే కార్డియోరెస్పిరేటరీ అరెస్ట్‌కు గురయ్యాడు. వైద్య సిబ్బంది తక్షణమే స్పందించి అతడికి సీపీఆర్ చేశారు. దాదాపు 5 నిమిషాల తర్వాత మిగెల్‌కు పల్స్ అందింది. వెంటనే అంబులెన్స్‌లో అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మిగెల్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ టెనెరిఫ్ క్లబ్ సంతాపం ప్రకటించింది. 2015లో సీనియర్ ఫుట్‌బాల్ కెరీర్‌ను ప్రారంభించిన మిగెల్.. పలు క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు. గతేడాదే టెనెరిఫ్ క్లబ్‌లో చేరాడు.

క్షేత్రస్థాయి పాలనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

రెవెన్యూ, హౌసింగ్, భూ సర్వే శాఖలకు సంబంధించిన అంశాలకు క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు తీసుకునే ఉద్దేశంతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో సమీక్షలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం నాడు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని షామీర్‌పేటలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు, జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఇన్‌చార్జి మంత్రులు పాల్గొననున్నారు. రెవెన్యూ సమస్యలు, గృహ నిర్మాణ పథకాల అమలు, భూ సర్వే పురోగతితోపాటు ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రం

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 04, 2026

TGSPDCL పరిధిలోని 21 సర్కిళ్లలో ఘనంగా విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

హైదరాబాద్, నవంబర్ 3: జన తెలంగాణ

వినియోగదారులతో ముఖాముఖి.. ఫిర్యాదుల స్వీకరణ..

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

విద్యుత్ హక్కులు, నాణ్యమైన సరఫరా, భద్రతపై విస్తృత అవగాహన

విద్యుత్ వినియోగదారుల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ఎ+స్రాణజూ పరిధిలోని 21 సర్కిళ్లలో మంగళవారం జాతీయ విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ జోన్లు, సర్కిళ్లు, డివిజన్లు, సబ్ డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, వినియోగదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా, లో వోల్టేజ్, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ బిల్లులు, కొత్త సర్వీసులు, 11 కేవీ హెచ్‌టీ సర్వీసులు, యూనిఫామ్ సర్వీస్ లైన్ ఛార్జీలు, సోలార్ నెట్ మీటర్లు, గృహజ్యోతి తదితర అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. వారి ఫిర్యాదులు, సూచనలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట, మేడ్చల్, యాదాద్రి, నల్గొండ తదితర సర్కిళ్ల పరిధిలోని దేవరకద్ర, జడ్చర్ల, ఆర్‌సీ పురం, కీసర, జీడిమెట్ల, కూకట్‌పల్లి, కల్వకుర్తి, కోస్గి, నర్సాపూర్, దుబ్బాక, హుస్నాబాద్, చౌటుప్పల్, తాండూరు తదితర ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల రైతులు, ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

మెట్రో జోన్ కార్యాలయంలో ప్రముఖుల హాజరు

హైదరాబాద్ మింట్ కాంపౌండ్‌లోని మెట్రో జోన్ సీఈ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి విద్యుత్ వినియోగదారుల అంబుడ్స్‌మన్ ఎం. శ్రీనివాస్ చారి, జ+=ఖీ-× చైర్‌పర్సన్ కె. సాయిబాబా, జ+=ఖీ-×× చైర్‌పర్సన్ డి. సురేష్, సభ్యులు కె. శోభారాణి, లలిత బాతుల, బి. అనిల్ రెడ్డి, మెట్రో జోన్ సీఈ పి. కరుణాకర్ బాబు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఈ పి. కరుణాకర్ బాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది వినియోగదారులతో మర్యాదపూర్వకంగా, సానుభూతితో వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు

విద్యుత్ భద్రతపై ప్రత్యేక అవగాహన

సిద్ధిపేట డివిజన్ డీఈ రామచంద్రయ్య వినియోగదారుల సమస్యలు, నాణ్యమైన విద్యుత్ సరఫరా, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, లో వోల్టేజ్, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలపై సమగ్రంగా వివరించారు. విద్యుత్ ప్రమాదాల నివారణ, తెగిపడిన విద్యుత్ తీగలను తాకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ లైన్లకు చెట్ల కొమ్మలు తగలడం వల్ల కలిగే ప్రమాదాలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో పాటించాల్సిన భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

వినియోగదారుల సంతృప్తే సంస్థ ప్రధాన లక్ష్యం

విద్యుత్ వినియోగదారులకు సేవ చేయడం అంటే కేవలం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా, వారి సమస్యలను ఓపికగా వినడం, ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపించడం, పారదర్శకమైన సేవలు అందించడం, విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించడం కూడా తమ బాధ్యతగా అధికారులు గుర్తించాలని ఈ కార్యక్రమాల ద్వారా స్పష్టం చేశారు.

గండిపేట కాండ్యూట్‌పై చురుగ్గా మరమ్మతు పనులు

నిర్ణీత గడువు కంటే ముందుగానే పనులు పూర్తి చేసేందుకు చర్యలు

వందేళ్లకు పైగా పురాతన రాతి నిర్మాణ కాండ్యూట్‌పై లీకేజీలకు మరమ్మతులు

భవిష్యత్తులో లీకేజీలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలి

నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలి

అధికారుల మధ్య సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 3జన తెలంగాణ

హైదరాబాద్ నగరానికి గండిపేట (ఉస్మాన్‌సాగర్) నుంచి తాగునీటిని సరఫరా చేసే వందేళ్లకు పైగా పురాతనమైన రాతి నిర్మాణ కాండ్యూట్‌పై లీకేజీల మరమ్మతు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. సబ్జా కాలనీ, టోలిచౌకి, మణికొండ ప్రాంతాల్లో ఏర్పడిన లీకేజీలను అరికట్టేందుకు జలమండలి నవంబర్ 3వ తేదీ మంగళవారం ఉదయం 6 గంటల నుంచి 4వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటల వరకు 36 గంటల పాటు షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో 20 ఎంజీడీల సామర్థ్యం గల కాండ్యూట్‌పై



మరమ్మతు పనులను అధికారులు వేగవంతం చేశారు. నిర్ణీత గడువు కంటే ముందుగానే పనులు పూర్తి చేసి, ప్రభావిత ప్రాంతాలకు తాగునీటి సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు.

ఈ సందర్భంగా జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. వందేళ్లకు పైగా పురాతనమైన కాండ్యూట్ కావడంతో మరమ్మతుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు పునరావృతం కాకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ శాశ్వత పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

మరమ్మతుల కారణంగా తాగునీటి సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా ట్రాన్స్‌మిషన్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

నగరానికి వివిధ జలవనరుల నుంచి ప్రతిరోజూ దాదాపు 560 ఎంజీడీల తాగునీరు సరఫరా అవుతుండగా, ప్రస్తుత షట్‌డౌన్ కేవలం గండిపేటకు సంబంధించిన 20 ఎంజీడీల కాండ్యూట్‌కు మాత్రమే పరిమితమని జలమండలి స్పష్టం చేసింది. కృష్ణా, గోదావరి, సింగూరు--మంజీరా తదితర ఇతర జలవనరుల నుంచి నీటి సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపింది.

మరమ్మతు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి, ప్రభావిత ప్రాంతాల్లో నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జలమండలి వెల్లడించింది. అప్పటివరకు వినియోగదారులు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసింది.

రంగారెడ్డి జోన్ , కేపీహెచ్‌బీ విద్యుత్ వినియోగదారుల దినోత్సవానికి విశేష స్పందన

హైదరాబాద్, నవంబర్ 3: జన తెలంగాణ

వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి

ఎస్ఈ చంద్రశేఖర్

విద్యుత్ సేవలపై వినియోగదారులతో ముఖాముఖి సమావేశం.. ఎఫ్ఓసీ సిబ్బందికి సన్మానం

విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జోన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10:30 గంటలకు కేపీహెచ్‌బీ సబ్‌స్టేషన్ ఆవరణలో వినియోగదారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేపీహెచ్‌బీ, కొండాపూర్ డివిజన్ల పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీల ప్రతినిధులు, వివిధ కేటగిరీలకు చెందిన విద్యుత్ వినియోగదారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వినియోగదారులు విద్యుత్ అధికారులు, సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. అదే సమయంలో ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడం, ట్రాన్స్‌ఫార్మర్ల



సామర్థ్యాన్ని పెంచడం వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జోన్ సీఈ గోపయ్య, జీఎం అంజయ్య, సైబర్ సిటీ సర్కిల్ ఎస్ఈ చంద్రశేఖర్, ఎస్ఏఓ రవికుమార్, డీఈలు శ్యామ్ కుమార్, కోటేశ్వరరావు, కేపీహెచ్‌బీ ఏడీఈ మాణిక్యాలు, కొండాపూర్ ఏడీఈ కమలాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఏఈలు, అకౌంట్స్ సిబ్బంది, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్ఎం) సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్ఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎ+స్రాణ-జూ అందిస్తున్న విద్యుత్ సేవలు, సంస్థ అమలులోకి తెచ్చిన ఖూజ, ఎు ఖూజ ఛార్జీల విధానం గురించి వివరించారు. వినియోగదారులు ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిబంధనల ప్రకారం నేరుగా విద్యుత్ సేవలు పొందాలని సూచించారు.

విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం ట్విట్టర్ (శ), 1912 టోల్ ఫ్రీ నంబర్, ఎ+స్రాణజూ మొబైల్ యాప్ ద్వారా అధికారులను సంప్రదించాలని వినియోగదారులకు సూచించారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ సిబ్బందికి ఆదేశించారు.

ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ సెక్షన్‌కు చెందిన ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఖీూజ) సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందిస్తూ ధర్మారెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం.!

హైదరాబాద్ నవంబరు 3 జన తెలంగాణ

నిర్మల్‌లో నిర్వహించిన మహా పాదయాత్రలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

పాకిస్తాన్‌లో కుట్రదారులకు, ఢిల్లీలో గుంట నక్కలకు వినిపించేలా వందేమాతరం నినాదాలు మార్మోగాలని పిలుపునిచ్చారు.వర్షం పడుతుంటే శుభసూచకమని, తెలంగాణలో రాబోయేది కాషాయ జెండా అని స్పష్టం చేశారు. సునీల్ బన్సల్ ఇక్కడికి రావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో కాషాయ జెండా ఎగురవేసిన సునీల్ బన్సల్ గారికి స్వాగతం పలుకుతూ, 3 కిలోమీటర్ల పాదయాత్రలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాల్గొన్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఢిల్లీలో నలుగురిని పోగేసుకొని కాంగ్రెస్ పార్టీ జూజఖ-ూూజఒ పార్టీగా మారి అరాచకాలు సృష్టిస్తున్న తీరును దేశ ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు.

రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ ఆరోపణలు చేస్తున్నారని, కానీ ఆయన చేస్తున్నది పేరు చోరీ రాజకీయాలని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ కుటుంబ చరిత్రను ప్రస్తావిస్తూ, ఫిరంగి జహంగీర్ నుంచి రాజీవ్ గాంధీ, అక్కడి నుంచి రాహుల్ గాంధీ వరకు వచ్చిన కుటుంబ రాజకీయాలపై ప్రశ్నలు సంధించారు.

విదేశీ కుట్రలతో నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాలను భారత్‌లోనూ సృష్టించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే +వఅగ-, +వఅ-దీప్తుతీఖ్ అలాంటి కుట్రలను అనుమతించబోదని, యువత దేశం వైపే నిలుస్తుందని స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డి తనను తాను ముఠా మేస్త్రీగా చెప్పుకుంటారని, కానీ వాస్తవానికి ఆయన మూటల మేస్త్రీ అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసిన రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తూ, ఢిల్లీలో మూటలు మోస్తున్నారని మండిపడ్డారు.

రాహుల్ గాంధీ చుట్టూ ప్రదక్షిణలు చేయడం ఆపి, రాష్ట్ర ప్రజల కోసం పనిచేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ప్రశ్నిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రూ.4,000 పెన్షన్ ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు కల్పించలేదు, విద్యార్థులకు ఖీవవ =వఅఎఎబతీంవఎవత్ చెల్లించలేదు, రైతులకు రైతు భరోసా అందించలేదు. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తూ, వారి సమస్యలను పక్కనపెట్టి ఢిల్లీలో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తూ, వారి సమస్యలను పక్కనపెట్టి ఢిల్లీలో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

నరేంద్ర మోదీ గారు కోట్లాది ప్రజల గుండెల్లోంచి పుట్టిన నాయకుడని, పది బొద్దింకలు ఆయనను ఏమీ చేయలేవని ధీమా వ్యక్తం చేశారు.

ఓటు చోరీ అంటూ ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీ, ఇప్పటివరకు ఎన్ని ఓట్లు తొలగించబడ్డాయో ఆధారాలతో చెప్పగలరా అని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు, రోహింగ్యాల పేరుతో 3 కోట్ల ఓట్ల కోసం కాంగ్రెస్ చేస్తున్న తపన, తాపత్రయం ఏమిటని నిలదీశారు.

ఓట్లతోనే గెలిచామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు, తమ గ్రామాల్లో ఒక్క ఓటైనా తొలగించబడిందా అని ప్రజలను అడగాలని అన్నారు.

కేరళలో, తమిళనాడులో కాంగ్రెస్, ఇతర పార్టీలు ఎలా గెలిచాయి? రేవంత్ రెడ్డి ఎలా గెలిచారు? అని ప్రశ్నించారు.

ఎన్నికల సంఘంపై నమ్మకం లేదని చెప్పే రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, కాంగ్రెస్ అరాచకవాదాన్ని అంతం చేసేందుకు బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం!

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు,తెలంగాణ బీజేపీ సహ ఇన్‌చార్జి, కర్ణాటక ఎమ్మెల్యే అభయ్ పాటిల్ గారు, తెలంగాణ బీజేపీ సహ ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యురాలు రేఖా శర్మ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆదిలాబాద్ ఎంపీ శగోడం నాగేశ్ ముధోల్ ఎమ్మెల్యే, రామారావు పాటిల్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నీటి సంరక్షణలో భాగస్వాములుగా 437 మంది వాటర్ వారియర్లు

PAANI యాప్ ద్వారా నీటి వృథా, దుర్వినియోగంపై ఫిర్యాదు చేసే అవకాశం

ప్రతి పౌరుడు వాటర్ వారియర్‌గా నమోదు కావాలి

నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చేందుకు జలమండలి కృషి

ప్రతి ఇంట్లో కనీసం 20 శాతం నీటిని పొదుపు చేయాలని జలమండలి పిలుపు

హైదరాబాద్ నవంబర్ 3 జన తెలంగాణ

తాగునీటి వృథా, దుర్వినియోగాన్ని అరికట్టి నీటి సంరక్షణలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు జలమండలి ప్రవేశపెట్టిన స్రాూాచీ× (పానీ) యాప్‌కు ప్రజల నుంచి స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు 437 మంది స్వచ్ఛందంగా జలమండలి వెబ్‌సైట్ ద్వారా వాటర్ వారియర్లుగా నమోదు చేసుకున్నారు.

నీటి సంరక్షణపై ఆసక్తి ఉన్న ప్రతి పౌరుడు జలమండలి వెబ్‌సైట్‌లో సేవ్ వాటర్ వాలంటీర్‌గా నమోదు చేసుకోవచ్చు. నమోదు చేసుకున్న వారు గూగుల్ ప్లే స్టోర్ నుంచి స్రాూాచీ× యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని తమ పరిసరాల్లో తాగునీటి వృథా, దుర్వినియోగాన్ని గుర్తించి ఫిర్యాదు చేయవచ్చు. ముఖ్యంగా తాగునీటితో వాహనాలు, ఫ్లోర్లు కడగడం, నీటి ట్యాంకులు పొంగిపొర్లడం, ఇతర రూపాల్లో నీటిని వృథా చేయడం వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చు.

వాలంటీర్ల ద్వారా అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నీటి దుర్వినియోగం నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతారు.

రాబోయే ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని జలమండలి విజ్ఞప్తి చేసింది. ప్రతి కుటుంబం తమ రోజువారీ నీటి వినియోగాన్ని కనీసం 20 శాతం తగ్గించుకోవాలని, నీటి లీకేజీలను అరికట్టడంతో పాటు తాగునీటిని అనవసర అవసరాలకు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

ప్రతి కాలనీ, అపార్ట్‌మెంట్, గేటెడ్ కమ్యూనిటీ, నివాస సముదాయం నుంచి ఎక్కువ మంది వాటర్ వారియర్లుగా ముందుకు రావాలని జలమండలి కోరింది. ప్రజల భాగస్వామ్యంతోనే నీటి వృథాను సమర్థవంతంగా అరికట్టగలమని, ప్రతి పౌరుడు స్రాూాచీ× యాప్‌ను వినియోగించి నీటి సంరక్షణ ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చింది.

వాటర్ వారియర్ నమోదు లింక్:
https://erp.hyderabadwater.gov.in/walc/VolunteerRegistration.aspx

స్రాూాచీ× యాప్ డౌన్‌లోడ్ లింక్:
https://play.google.com/store/apps/details?idRcom.hmwssb.paani

ప్రతి ఇంట్లో 20 శాతం నీటి పొదుపు -- ప్రతి పౌరుడు ఒక వాటర్ వారియర్..!

సామర్థ్య నిర్మాణ కార్యక్రమం

హైదరాబాదు నవంబరు 3 తెలంగాణ

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+నవీజ), అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ూూజ×) సహకారంతో, 3 నవంబర్ 2026న హైదరాబాద్‌లోని ూూజ×లో మున్సిపల్ అధికారుల కోసం ఒక రోజు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

ఈ కార్యక్రమం ఘన వ్యర్థాల నిర్వహణ, ూబెవీ నియమాలు 2026, బల్క్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ూదీవీ 2.0 (అర్బన్), ప్రగతి 50 నగరాలు, స్వచ్ఛ సర్వేక్షణ్ సూచికలు ధృవీకరణలపై దృష్టి సారిస్తుంది.

ఈ కార్యక్రమంలో ఎవీణూ మెట్రోపాలిటన్ కమిషనర్; ప్రభుత్వ కార్యదర్శి, మెట్రోపాలిటన్ ఏరియా పట్టణాభివృద్ధి (ఎవీణూ పరిమితులు); +ఎవీజ ప్రత్యేక అధికారి అయిన సర్ఫరాజ్ అహ్మద్, xూూ కీలకోపన్యాసం చేస్తారు. సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేయడానికి మెరుగైన పట్టణ పరిపాలన కోసం సామర్థ్య నిర్మాణాన్ని పెంపొందించడానికి ూూజ× మరియు +ఎవీజ మధ్య ఒక అవగాహన ఒప్పందం (వీశేఖ) కూడా మార్పిడి చేయబడింది.

ముఖ్య ప్రముఖులు పాల్గొన్నవారు:

సర్ఫరాజ్ అహ్మద్, xూూ; ఆర్. వి. కర్ణన్, xూూ, కమిషనర్, +ఎవీజ; డా. ఎన్. రమేష్ కుమార్, ఐఏఎస్ (రిటైర్డ్); డా. బి. జనార్దన్ రెడ్డి, ఐఏఎస్ (రిటైర్డ్); డా. ఎం. స్నేహలత; డా. వల్లి మణికం; డా. ఓ. పి. సింగ్; ఉదయ్ సింగ్ గౌతమ్; కె. బి. రంజిత్ కుమార్; మరియు డి. ఫణి కృష్ణ.

ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలి

హైదరాబాద్ నవంబరు జన తెలంగాణ



తుమ్మిడిహట్టి బ్యారేజ్ పైన మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని వారికి సూచించారు. ఇప్పటికే చేసుకున్న ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను మహారాష్ట్రకు అందజేయాలని సీఎం స్పష్టం చేశారు.

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మిడిహట్టి పైన అధికారులతో సమీక్ష జరిపారు. మహారాష్ట్రతో ఇటీవల జరిపిన చర్చలు, ఇతర అంశాలపైన అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఇందుకోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామన్నారు. భూముల ముంపుపైన మహారాష్ట్ర ఎలాంటి సర్వే చేయించుకున్నా తమకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర అధికారులకు కావాల్సిన సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు.

ఈ సమీక్షలో ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇరిగేషన్ సెక్రటరీ శ్రీధర్, ఇరిగేషన్ ఈఎన్‌సీ (జనరల్) రమేష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మానవత్వానికి మరో నిదర్శనం..

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్

హైదరాబాద్ నవంబరు 3 జన తెలంగాణ

కురవి మండలం, సీరోల్ గ్రామానికి చెందిన గుణిగంటి వంశీ గారికి న్యూరో సర్జరీ (నరాల సంబంధిత సమస్య) చికిత్సలో భాగంగా వైద్యులు సూచించిన శస్త్రచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (ూూజ) ద్వారా రూ.5,00,000 (ఐదు లక్షల రూపాయలు) మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జటోత్ రామచంద్ర నాయక్

ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి, వారి ఆరోగ్యానికి భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రజా సేవలో ముందుంటున్న డాక్టర్ రాంచంద్రు నాయక్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు.తెలిపారు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 04, 2026

తెలివి ఉన్నోడు, విషయం తెలిసి ఉన్నోడు నోరు మూసుకుని కూర్చుంటే అన్యాయం రాజ్యమేలుతుంది

పుట్టిన గడ్డకు మేలు చేయాలన్నది నా సంకల్పం
మక్తల్ నియోజకవర్గంలో 2200 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి
గ్రామాల వారీగా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ
మక్తల్ మండలంలోని 39 గ్రామాల సమస్యలపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష



హైదరాబాదు నవంబర్ 3 జన తెలంగాణ

నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మక్తల్ మండలంలోని 39 గ్రామాల వారీగా మక్తల్ క్యాంపు కార్యాలయంలో సర్పంచ్‌లు, ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ప్రతి గ్రామానికి 20 నుంచి 30 నిమిషాల సమయం కేటాయించి, ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కూలంకషంగా చర్చించారు. గ్రామాల వారీగా సమస్యలను స్వయంగా నోట్ చేసుకున్న మంత్రి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు.

ఈ సందర్భంగా మక్తల్ మండల నాయకులతో మంత్రి మాట్లాడుతూ....

నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని ప్రతి గ్రామానికి సంబంధించిన సమస్యలను విడివిడిగా గుర్తించి, ప్రజాప్రతినిధులతో ఇంత సమగ్రంగా సమీక్షించే కార్యక్రమం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. తెలివి ఉండి, విషయం తెలిసి ఉన్నవారు నోరు మూసుకొని ఉంటే అన్యాయం రాజ్యమేలుతుందని, ప్రస్తుతం మక్తల్ లో జరుగుతున్న అభివృద్ధిపై నాయకులు గళం విప్పాలని సూచించారు. తాను ఈ గడ్డపైనే పుట్టానని, పుట్టిన నేలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు.

మక్తల్ నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 2,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇన్నేళ్లుగా జరగని అభివృద్ధి ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతున్నందుకు సంతోషపడాలో...ఇన్నాళ్లు ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని బాధపడాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మక్తల్ ప్రాంతం నేడు తన రూపురేఖలను మార్చుకుంటూ ప్రగతి పథంలో దూసుకెళ్తోందని స్పష్టం చేశారు.

మక్తల్ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కీలక పనులను మంత్రి వివరించారు. మక్తల్ నియోజకవర్గంలో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు 500 కోట్లతో బీటీ రహదారులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని గ్రామాలన్నింటిలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

మక్తల్ పట్టణంలో ఆధునిక వైద్య సదుపాయాలతో 80 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టినట్లు, అది ఈ సంక్రాంతి లోపు ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి తెలిపారు.

క్రీడాకారుల ప్రతిభకు వేదిక కల్పించేందుకు 26 కోట్లతో ఆధునిక స్టేడియం నిర్మిస్తున్నామన్నారు.

మక్తల్--నారాయణపేట నాలుగు లేన్ల రహదారికి 237 కోట్లతో ప్రభుత్వం నిధులు మంజూరు చేయడమే కాకుండా టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేసిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

భూత్పూర్ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన గ్రామాలకు బదులుగా ఆధునిక హంగులతో నూతన పునరావాస గ్రామాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అనుగొండకు 50 కోట్లు, అంకెన్‌పల్లికి 28 కోట్లు, దాదన్‌పల్లికి 30 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు కేటాయించిందని వివరించారు.

చిట్యాల--గజరందొడ్డి బ్యారేజీ కమ్ బ్రిడ్జి, కాట్రేవుపల్లి బ్రిడ్జితో పాటు పలు ప్రాంతాల్లో వంతెనల నిర్మాణానికి చర్యలు చేపట్టామని , ఇందులో కొన్ని పూర్తయ్యి అందుబాటులోకి వచ్చాయని మంత్రి గుర్తు చేశారు.

గతంలో మక్తల్ లో విద్యారంగ అభివృద్ధి కుంటుపడిందని, డిగ్రీ కళాశాల లేక ఇంటర్మీడియట్‌తోనే చదువు ఆపేసిన ఎంతోమంది విద్యార్థులకు ఇప్పుడు మక్తల్‌లో డిగ్రీ కళాశాల అందుబాటులోకి రావడంతో ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం లభించిందన్నారు.విదేశీ విద్యకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్య తో నియోజకవర్గానికి చెందిన 64 మంది విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఒక్కొక్కరికి 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.



రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించామన్నారు.

గతంలో నారాయణపేటకు వెళ్లాల్సిన కోర్టు సేవలు ఇప్పుడు మక్తల్‌కే అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొంటూ, ఇది ప్రాంత అభివృద్ధిలో మరో ముఖ్యమైన ముందడుగు అని మంత్రి వివరించారు.

అభివృద్ధిపై విమర్శలు కాదు.. వాస్తవాలు తెలుసుకోవాలి

మక్తల్--నారాయణపేట నాలుగు లేన్ల రహదారికి ఇప్పటికే రూ.237 కోట్లు మంజూరై, టెండర్లు కూడా పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. అయినప్పటికీ ప్రతిపక్ష మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి రహదారి కోసం పాదయాత్ర చేపట్టడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని విమర్శించారు. అభివృద్ధి పనుల వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు.

మక్తల్‌లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోడెద్దుల్లా సమాంతరంగా కొనసాగుతున్నాయని పేర్కొన్న మంత్రి, వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమష్టి అభివృద్ధికే ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. నేను బాగుండాలి అనుకుంటే సరిపోదు.. మనమంతా బాగుంటేనే నియోజకవర్గం బాగుంటుంది తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలని సూచించారు. గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

ఢిల్లీల కుస్తీ.. గల్లీల దోస్తీ! కరువుతో తెలంగాణ తల్లడిల్లుతుంటే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ డ్రామాలు"

ఎల్ నినో, కరువు సహాయంపై అమిత్ షా ఎందుకు నోరు విప్పలేదు?
== టాక్స్ నిజమైతే సీబీఐ, ఈడీ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు?
తెలంగాణలో అమలవుతోంది 'అనుముల రాజ్యాంగమా'? 'అంబేద్కర్ రాజ్యాంగమా'? -- డీజీపీకి నేరుగా ప్రశ్న
ప్రజాసమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదు!



హైదరాబాద్ నవంబర్ 3 జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్రం తీవ్ర కరువు కాటకాలతో, గ్రౌండ్ వాటర్ పడిపోయి రైతంగం, ప్రజలు అల్లాడుతుంటే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ రాజకీయ విన్యాసాలు చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ ఘాటుగా విమర్శించారు.

మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యమైన అంశాలు, డిమాండ్లు క్రింది విధంగా ఉన్నాయి:

కరువు విలయతాండవం -- రేవంత్ రెడ్డి సర్కార్ వైఫల్యంలి

మళ్లీ బోర్ల రాజ్యం: 2014 నుంచి కేసీఆర్ ఇచ్చిన నీళ్లతో వ్యవసాయం చేసిన రైతన్నలు, ఇవాళ మళ్లీ నీళ్లు లేక, గ్రౌండ్ వాటర్ పాతాళానికి పడిపోవడంతో బోర్లపై ఆధారపడే దుస్థితికి వచ్చారన్నారు

ముందస్తు హెచ్చరికలు పట్టించుకోలేదు: ఫిబ్రవరి, మార్చిలోనే మెటీరియాలజీ డిపార్ట్‌మెంట్ ఎల్ నినో (జుశ్రీ చీఱశీ) కరువు రాబోతుందని హెచ్చరించినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏమాత్రం సమాయత్తం కాలేదు. పక్క రాష్ట్రం కంటే దారుణమైన పరిస్థితుల్లోకి తెలంగాణను నెట్టివేసారు.

నీళ్ల దోపిడీ: ఒకపక్క తెలంగాణ పొలాలు ఎండిపోతుంటే, మరోపక్క 750 టీఎంసీల గోదావరి నీళ్లు, 250 టీఎంసీల కృష్ణా నీళ్లు (మొత్తం 1000 టీఎంసీలు) ఆంధ్రాకు తరలిపోతుంటే ప్రభుత్వం కళ్లు అప్పగించి చూస్తోంది. కన్నెపల్లి వద్ద కేవలం రూ. 10 కోట్లతో రబ్బర్ డ్యామ్ కడితే రెండు టీఎంసీల నీటిని కాపాడుకోవచ్చు, కానీ ఆ సోయి కూడా ప్రభుత్వానికి లేదనీ ఆరోపించారు

అమిత్ షా పర్యటనపై ప్రశ్నల వర్షం -- 'ఎల్ నినో'పై మౌనం ఏల?

కరువుపైమాట లేదు: కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ వచ్చి భాగ్యలక్ష్మి గుడికి పోయారు, పాదయాత్రలు చేశారు, సినిమా యాక్టర్లను కలిశారు కానీ.. తెలంగాణను పట్టిపీడిస్తున్న కరువు, తాగునీరు, సాగునీటి కష్టాల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం అత్యంత భాదాకరం, బాధ్యతారాహిత్యం.

ఎన్‌డీఆర్ఎఫ్ (చీణ=ఖీ) నిధులు ఏవి?: కరువు సహాయం ఫైలు ఉండేదే హోం శాఖ వ్యవసాయ శాఖ దగ్గర. తెలంగాణ అసెంబ్లీ రూ. 20,000 కోట్లు అడిగితే.. కేంద్రం నుంచి రూపాయి అయినా ఇస్తామని అమిత్ షా ప్రకటించారా?

== టాక్స్ డ్రామాలు: అమిత్ షా, మోడీలు 'ఆర్ఆర్ టాక్స్' (== ఱుఱ) అని ఆరోపణలు చేయడం తప్ప, తమ చేతిలో ఉన్న సీబీఐ (జదీ×), ఈడీ (జుణ), ఐటీ (×ం) సంస్థలతో విచారణ ఎందుకు జరిపించడం లేదు? ఢిల్లీకి చార్టర్డ్ ఫ్లైట్లలో సంచులు పోతున్నాయని అంటుంటే చూస్తూ ఊరుకుంటారా? ఇది 'గల్లీల కుస్తీ - ఢిల్లీల దోస్తీ' కాకపోతే మరేమిటి?

రేవంత్ రెడ్డి డ్రామాలు -- ఢిల్లీ పర్యటనల డొల్లతనం

హామీలు ఏమయ్యాయి?: రైతు డిక్లరేషన్ అని, గ్యారెంటీలని నమ్మించి గొంతు కోశారు. ఢిల్లీకి పోయి రాజకీయ ధర్నాలు చేయడానికి సమయం ఉంటుంది కానీ, కేంద్ర వ్యవసాయ/హోం మంత్రులను కలిసి రూ. 20,000 కోట్ల కరువు ప్యాకేజీ సాధించడానికి రేవంత్ రెడ్డికి మనసొప్పదా?

ఓటు చోరీ డ్రామా: ఓటుకు నోటు కేసులో ?50 లక్షల క్యాష్‌తో దొరికిన రేవంత్ రెడ్డి, ఇవాళ ఢిల్లీలో ఓటు చోరీ గురించి మాట్లాడటం హాస్యాస్పదం, హిపోక్రసీకి పరాకాష్ట. అని

పోలీసుల తీరుపై మండిపాటు -- 'అనుముల రాజ్యాంగమా'?లి

పోలీసుల పక్షపాతం: కాంగ్రెస్, బీజేపీ నాయకులు ధర్నాలు, పాదయాత్రలు చేస్తే అనుమతులిచ్చే డిపార్ట్‌మెంట్.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు ప్రజల పక్షాన, పబ్లిక్ హియరింగ్‌లలో పాల్గొనడానికి పోతుంటే గొర్రెల మేకల తరహాలో లాక్కెళ్లి ముందస్తు అరెస్టులు చేస్తోంది.

డీజీపీకి ప్రశ్న: తెలంగాణలో అమలవుతున్నది "అనుముల రాజ్యాంగమా?" లేక అంబేద్కర్ రాజ్యాంగమా? అని డిజిపి ఆనంద్ గారిని నిలదీస్తున్నాం. ఆర్టికల్ 14, ఆర్టికల్ 19 అందరికీ సమానంగా వర్తిస్తాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాత్కాలికం, పోలీసులు రాజ్యాంగానికి కట్టుబడి పనిచేయాలనీ పేర్కొన్నారు

బీఆర్ఎస్ పార్టీ ప్రధాన డిమాండ్లు:

కరువు సాయం ప్రకటించాలి: కేంద్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణకు రూ. 20,000 కోట్ల కరువు సహాయం నిధులను విడుదల చేయాలి.

రబ్బర్ డ్యామ్ నిర్మాణం: కన్నెపల్లి వద్ద తక్షణమే రబ్బర్ డ్యామ్ నిర్మించి నీటిని ఎత్తిపోసి రైతులను, తాగునీటి సమస్యలను ఆదుకోవాలనీ తెలిపారు

శ్వేతపత్రం విడుదల: గోదావరి, కృష్ణా జలాల్లో 1000 టీఎంసీల నీళ్లు సముద్రం పాలవ్వడానికి గల కారణాలపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం (ఔష్ట్రఱ్ఱవ ఖ్రాఱుూవతీ) విడుదల చేయాలన్నారు

సీబీఐ/ఈడీ విచారణ: అమిత్ షా గారు చేసిన '== టాక్స్' ఆరోపణలు నిజమైతే వెంటనే సీబీఐ లేదా ఈడీ విచారణ వేయాలి, లేకపోతే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.

అరెస్టులు ఆపాలి:

ప్రతిపక్ష నాయకులపై అక్రమ ముందస్తు అరెస్టులు నిలిపివేసి, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాపాడాలి.

ఎన్ని అరెస్టులు చేసినా, ఎన్ని ఇండ్లలో బంధించినా.. తెలంగాణ రైతుల కోసం, తెలంగాణ ప్రజల అభ్యుదయం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుంది.

ఈ ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ నాయకులు పాల్వాయి స్రవంతి రెడ్డి తొట్ల స్వామి యాదవ్, కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యుత్ వినియోగంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి

ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిర్వహించిన పబ్లిక్ హియరింగ్ కు హాజరైన ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్

హైదరాబాదు నవంబరు 3 జన తెలంగాణ

రాష్ట్రంలో విద్యుత్ వినియోగంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నారు రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరగడం అభివృద్ధికి చిహ్నం.ప్రజా ప్రభుత్వం తీసుకున్న చర్యలతో



పరిశ్రమల ఉత్పత్తులు పెరిగాయి. దాంతో విద్యుత్ వినియోగం పెరిగిందనీ అన్నారు గత ప్రభుత్వం విద్యుత్ విషయంలో వాస్తవాలు చెప్పే ప్రయత్నం చేయలేదనీ గత ప్రభుత్వం బొగ్గు లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా యాదాద్రి పవర్ ప్లాంట్ కట్టారు.భారమైన ఈ ప్లాంట్ ను ప్రజా ప్రభుత్వం వినియోగంలోకి తెచ్చిందనీ తెలిపారు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటి ప్రాజెక్టులు, పవర్ ప్లాంట్ల ఖర్చు తడిసి మెపడయ్యాయి.నీళ్ళు, విద్యుత్ విషయంలో బిఆర్ఎస్ నేతలు ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు.ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత ప్రజా ప్రభుత్వంపై ఉందనీ అందుకే మేము ఏ విషయంలోనైనా ప్రజలకు వాస్తవ పరిస్థితి చెప్పే ప్రయత్నం చేస్తున్నామనీ అన్నారు

తెలంగాణలో రైతులు అల్లాడుతుంటే.. ఢిల్లీలో ఓట్ చోరీ పేరుతో రేవంత్ రెడ్డి నాటకాలు ఆడున్నడు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఫైర్

రేవంత్‌ది 'బ్రెయిన్ చోరీ'.. రాహుల్ గాంధీది 'నామ్ చోరీ'.. దేశాన్ని దోచుకునేందుకు ఇద్దరు దొంగల కుట్ర
నిర్మల్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ మహాపాదయాత్ర విజయవంతం, కదంతొక్కిన బీజేపీ శ్రేణులు, ప్రజలు.
12 లక్షల కోట్ల అవినీతి కాంగ్రెస్ చరిత్ర.. అవినీతి మచ్చలేని పాలన ప్రధాని నరేంద్ర మోదీ గారిది
తెలంగాణలో భవిష్యత్తు బీజేపీదే.. గ్రామగ్రామానా పార్టీని బలోపేతం చేయాలి: రాంచందర్ రావు పిలుపు

హైదరాబాద్ నవంబర్ 3 జన తెలంగాణ

దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో చేపట్టిన 'బీజేపీ మహాపాదయాత్ర' అశేష జనవాహిని మధ్య అత్యంత ఉత్సాహభరితంగా ప్రారంభమై విజయవంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని శాంతినగర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ మహాపాదయాత్రలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్ గారు, బిజెపి తెలంగాణ రాష్ట్ర సహ ఇన్‌చార్జి రేఖా శర్మ గారు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు, బీజేపీ శాసనసభా పక్ష (దీజీూూ) నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , జి. నగేష్ , ధర్మపురి అర్వింద్ ఎమ్మెల్యేలు రామారావు పటేల్ రాకేష్ రెడ్డి పాయల్ శంకర్ పాల్వాయి హరీష్ బాబు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ గారు సహా పార్టీ ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వ్యవసాయానికి సాగునీరు, విద్యుత్ అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని, అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్న దుస్థితిని కనీసం పట్టించుకోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఢిల్లీకి వెళ్లి 'ఓట్ చోరీ' అంటూ అసత్య ప్రచారాలు, రాజకీయ నాటకాలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నట్లు.. అది ఓట్ చోరీ కాదని, అసలు ఆయన బ్రెయినే చోరీ అయిందని.. అటు గాంధీ పేరును దొంగిలించి రాహుల్ గాంధీ 'నామ్ చోరీ'కి పాల్పడ్డారని ఎద్దేవా చేశారు. ఈ ఇద్దరు దొంగలు కలిసి దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏకంగా రూ. 12 లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసి అవినీతికి మారుపేరుగా నిలిచిందని రాంచందర్ రావు గుర్తుచేశారు. కానీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఒక్క అవినీతి మచ్చ కూడా లేకుండా నీతివంతమైన, దేశభక్తితో కూడిన స్వచ్ఛమైన పాలన అందిస్తోందని స్పష్టం చేశారు. నీతివంతమైన మోదీ ప్రభుత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచి కూల్చేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని, ఆ కుట్రలను మనమంతా కలిసికట్టుగా ప్రజాక్షేత్రంలో తిప్పికొడుతూ ఎండగట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడి, గ్రామగ్రామానా బీజేపీని మరింత పటిష్టం చేయాలని, భవిష్యత్తులో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

సింగరేణిలో గైర్హాజరు కారణంగా తొలగింపునకు గురైన వారి కేసుల పునఃపరిశీలనకు దరఖాస్తుల ఆహ్వానం

సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ నవంబర్ 03, జన తెలంగాణ

సింగరేణి సంస్థలో 2023 నుంచి 2025 మధ్య కాలంలో విధులకు గైర్హాజరు కారణంగా తొలగించబడిన మాజీ ఉద్యోగుల కేసులను పునఃపరిశీలించాలని యాజమాన్యం నిర్ణయించింది. మళ్లీ ఉద్యోగంలోకి తీసుకునేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. 01.01.2023 నుంచి 31.12.2025 మధ్య కాలంలో గైర్హాజరు కారణంగా తొలగించబడిన వారు దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. 01.04.2026 నాటికి 46 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలని పేర్కొంది.

ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కోల్ బెల్ట్ ప్రాంత ప్రజా ప్రతినిధులతో సమావేశం సందర్భంగా డిస్మిస్డ్ ఉద్యోగులకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరిన నేపథ్యంలో ఈ అంశాన్ని పరిశీలించాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో 2023 నుంచి 2025 మధ్య కాలంలో గైర్హాజరు కారణంగా డిస్మిస్ అయిన ఉద్యోగులకు అవకాశం కల్పిస్తూ యాజమాన్యం మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసింది.

ఇవీ అర్హతలు....

తొలగించబడిన కాలానికి ముందున్న గత 05 క్యాలెండర్ సంవత్సరాలలో ఏదైనా 2 సంవత్సరాలలో కనీసం 100 మస్టర్లు పూర్తి చేసి ఉండాలి. జనరల్ అసిస్టెంట్ ట్రైనీ (ఖ+), కేటగిరీ-× పోస్టులో పునఃనియామకం కోసం వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి. అర్హత కలిగి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే డిస్మిస్డ్ ఉద్యోగులు తగిన ప్రొఫార్మాలో దరఖాస్తును పూర్తి చేసి, తాము చివరగా పనిచేసిన గని / డిపార్ట్‌మెంట్ అధిపతికి సమర్పించాలి.

దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ 14.11.2026గా సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఏరియా జనరల్ మేనేజర్లు అర్హత కలిగిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, తదుపరి చర్యల నిమిత్తం నిర్దిష్ట తేదీలోగా సంబంధిత అధికారులకు పంపించాలని కోరింది. పూర్తి వివరాల కోసం సంబంధిత గనులు లేదా శాఖల అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది.

అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదు?

అమిత్ షా కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్

హైదరాబాద్ నవంబర్ 3 జన తెలంగాణ

బీజేపీ ఎప్పటికి అధికారంలో ఉంటది అని అమిత్ షా అంటుండనీ ూ×= ను అడ్డం పెట్టుకొని పర్మినెంట్ గా అధికారంలో ఉండాలని చూస్తున్నారనీ మండిపడ్డారుదీ=ూ ఓట్ల దానం తో తెలంగాణ లో 8మంది ఎంపీలు గెలిచారన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదు? సచ్చేది లేదు?అమిత్ షా హైదరాబాద్ కంటే మణిపూర్ పోయి ఉంటే బాగుండేదనీ మణిపూర్ అల్లర్ల తో బగ్గుమంటుంది తొలగించిన 13కోట్ల 30లక్షల ఓట్లలో 3కోట్ల మంది ఇల్లిగల్ ఓట్లు ఉన్నాయని అమిత్ షా అంటుండనీ తెలిపారు 3కోట్ల మంది ఇల్లీగల్ గా దేశంలో కి వస్తే హోమ్ మంత్రిగా మీరు ఏమి చేశారు?దేశంలో పలికి ఎంతమంది విద్రోహ శక్తులు వచ్చాయి?దేశంలో ఇంటర్నల్ సెక్యూరిటీ పరిస్థితి ఏంటి?12ఏండ్ల నుండి బంగ్లాదేశ్, పాకిస్థాన్ నుండి ఎంత మంది దేశంలో కి వచ్చారు?దేశంలో ఇద్దరు గుస్పతి లు మోడీ ,అమిత్ షా లు గుజరాత్ నుండి డిల్లీకి వచ్చారనీ 2014 నుండి ఇద్దరి గుస్పతి లనుండి దేశానికి దరిద్రం పట్టిందివల్లభాయ్ పటేల్ హోమ్ మిస్టర్ గా ఎవరి దగ్గర ఉన్నారు కాంగ్రెస్ లోనే కదా?కేరళ,తమిళనాడు, హర్యానా లో ఒక్క ఓటు కూడా బీజేపీ కి పడదనీ జోస్యం చెప్పారుడబుల్ సర్కార్ అంటే గంగా, యమునా, సబర్మతి నే అభివృద్ధి చేస్తారా?మిగతా రాష్ట్రాల్లో అభివృద్ధి చేయరా?లక్షలాది మంది జంతర్ మంతర్ దగ్గరికి వస్తే కానీ బుద్ధి రాలేదుఈనెల నుండి జరిగే పార్లమెంట్ స్పెషల్ సెషన్ లో జజుజ జ్ఞానేశ్వర్ కుమార్ ను తొలగించడానికి ప్రయత్నం చేయండిరాహుల్ గాంధీ అడిగిన డిమాండ్ల ను దీజీూ నెరవేర్చాలనీ అన్నారు1) జ్ఞానేశ్వర్ కుమార్ ను తొలగించాలి2) జ్ఞానేశ్వర్ కుమార్ పై విచారణ జరగాలి3) తొలగించిన ఓట్లను సరిచేసి వాటిని యాడ్ చేయాలిడబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే నిధులు ఇస్తామనే పిచ్చి ఆలోచన మానుకోండనీ పేర్కొన్నారు అమిత్ షా మున్నాభాయ్ ఎఎంఎ లాగ ఆలోచించకుండా వాస్తవాలను మాట్లాడాలితెలంగాణ లో 50 శాతం అర్బనైజేషన్ కావాలంటే === రావాలనీ హైదరాబాద్ ఎక్కడైన తమ పనులు పూర్తి చేసుకొని ఇంటికి చేరుకోవాలంటే మెట్రో ఫేజ్-2 పూర్తి కావాలనీ తెలిపారు

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 04, 2026

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఈ - లాటరీ ప్రారంభం

నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో 4 నియోజకవర్గాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఈ - లాటరీ ప్రారంభించిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాదు నవంబర్ 3 జన తెలంగాణ

హైదరాబాద్ క్యూర్ ఏరియా కి సంబంధించి గోషామహల్ , చాంద్రాయణ గుట్ట, ఎల్బీనగర్, ముషీరాబాద్ నియోజకవర్గాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్లకు ఈ లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపికకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్, హౌసింగ్ ఎండీ గౌతమ్,ఇతర ముఖ్య అధికారులు ఈ – లక్కీ డ్రా విధానం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు 1.కోమల్ అనే మహిళ 2. బచల చైతన్య,3, మధుగుల మమత ,4.గ్యాదరి నందిని,5. చిన్నపగ వీరమణి,6.అమరకీర్తి పేర్లను చదివి వినిపించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌లక్కీ డ్రా ద్వారా ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారికి శుభాకాంక్షలు ప్రజా ప్రభుత్వం లో నియోజకవర్గానికి 5500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగింది.. మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ,రెండవ దశలో 2 వేల ఇళ్లు మంజూరు చేయడం జరిగిందనీ తెలిపారు చాలా వరకు మొదటి దశ ఇల్లు పూర్తయ్యాయి.. ఫేజ్ మ్యానర్ లో వారికి డబ్బులు ఇవ్వడం జరుగుతుందనీ గతంలో ఉపాధి ఒక దగ్గర



ఉంటే ఇల్లు ఒక దగ్గర ఉండేది.. అక్కడ నిర్మించిన ఇళ్లలో ఉండే పరిస్థితి లేకుండే..అలాంటి పరిస్థితి రావద్దని ఉపాధి ఎక్కడ ఉంటే ఇల్లు అక్కడే ఉండాలని నిర్ణయించాం.. అని తెలిపారు గుడిసెలు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో, పార్టీ, కుల, మత సంబంధం లేకుండా అందరికీ ఈ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. మధ్యలో కట్టుకొని ఆపుకున్న వారికి, కొత్తగా ఇళ్లు లేని పేదలకు ఇవి వర్తిస్తాయి.అర్బన్ ప్రాంతాల్లో ల్యాండ్ అవైలబిలిటీ సమస్య మరియు కన్స్ట్రక్షన్ కాస్ట్ తేడా కారణంగా, నియోజకవర్గాల్లోనే స్థలాలు ఉన్నవారికే ఆ స్థలంలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.అర్హులైన పేదలందరికీ, ముఖ్యంగా సొంత స్థలం ఉండి ఇళ్లు కట్టుకోవాలనుకునే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అని పేర్కొన్నారు హైదరాబాద్ లో స్థలాలు లేకపోవడం వల్ల ముఖ్యమంత్రి గారు అత్యంత విలువైన స్థలాన్ని ఇచ్చి అత్యాధునిక ఇళ్లు నిర్మించడం జరుగుతుందిఅప్లికేషన్ తర్వాత 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లు లాటరీ జరుగుతుంది..ఈరోజు 4 నియోజకవర్గాలకు సంబంధించి గోషామహల్ చాంద్రాయణ గుట్ట ఎల్బీనగర్ ముషీరాబాద్ నియోజవర్గాలకు డ్రా తీయడం జరుగుతుందన్నారు త్వరలోనే ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరుగుతుంది.ఆర్టీసీ విలువైన స్థలాలు కూడా ఇందిరమ్మ ఇల్లు కి కేటాయించడం జరిగింది..ప్రభుత్వ స్థలాలను సేకరిస్తున్నాం.. అన్నారు అర్హత ఉన్న వారు రేషన్ కార్డులు లేని వారిని ప్రభుత్వం అందిస్తుంది.. కొత్త వారు పేర్లు నమోదు చేసుకోవాలనీ ఆరోగ్య శ్రీ 5-10 లక్షలకు పెంచుకున్నాం..సున్నా వడ్డీ బుణాలు అందిస్తున్నాం.. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం. అని హైదరాబాద్ లో మహిళా సంఘాలు సభ్యత్వం తక్కువగా ఉంది..మహిళలు మహిళా సంఘాల్లో చేరాలి.ా1 కింద స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి కూడా త్వరలోనే ఇల్లు మంజూరు చేస్తాం..వారు 2 వేల మంది ఉన్నారనీ గుర్తు చేశారు

రేషన్ బియ్యంపై అక్రమార్కుల కన్ను

- రాజకీయ నాయకుల కనుసైగల్లోనే
- అక్రమార్కులను కట్టడి చేయడంలో ప్రభుత్వ శాఖలు విఫలం
- రేషన్ బియ్యం అక్రమ దందాకు కొంతమంది అధికారుల అండదండలు
- నగరంలో,నగర శివారుల్లో రేషన్ బియ్యం దందా జోరు
- గోదాంలకు తరలింపు.. బ్రాండెడ్ సంచుల్లో రీ ప్యాకింగ్
- బియ్యం ధరలకు రెక్కలు రావడంతో పెరిగిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం
- సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ ఏది.? టాస్క్‌ఫోర్స్ దాడులు నామమాత్రమేనా.?

పేదలకు అందాల్సిన ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తోంది. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు అందించాల్సిన ఉచిత బియ్యం పక్కదారి పడుతూ గ్రేటర్ హైదరాబాద్ నగరం తో పాటు నగర శివారుల్లోని గోదాంలకు చేరుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు దాదాపు 80 రూపాయలకు భారీగా పెరగడంతో రేషన్ బియ్యానికి డిమాండ్ పెరిగి అక్రమ వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తున్నట్లు తెలుస్తోంది. పేదల ఆకలి తీర్చాల్సిన బియ్యం అక్రమార్కుల వ్యాపారానికి కేంద్రంగా మారడం ఆందోళన కలిగిస్తోంది.

బ్రాండెడ్ సంచుల్లో రేషన్ బియ్యం

అక్రమ రవాణా చేస్తున్న బియ్యాన్ని గోదాంలలో నిల్వ చేసి,



ఇతర బ్రాండ్ల పేర్లతో ఉన్న సంచుల్లో నింపి యదేచ్ఛగా మార్కెట్‌కు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ బియ్యాన్ని సేకరించడం, నిల్వ చేయడం, రీ ప్యాకింగ్ చేయడం, ఇతర ప్రాంతాలకు సరఫరా చేయడం వంటి వ్యవహారాలు వ్యవస్థీకృతంగా సాగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ దందా వెనుక ఎవరున్నారు.? ఎక్కడి నుంచి బియ్యం వస్తోంది.? ఎవరికి సరఫరా చేస్తున్నారు.? అన్న ప్రశ్నలకు అధికారుల నుంచి సమాధానం పూర్తిగా కరువవుతోంది. ఉదయం 3 గంటల నుండి తెల్లవారు 7 గంటల వరకు ఈ దందా దర్జాగా సాగుతోందని ప్రజలు పేర్కొంటున్నారు.

శివారుల్లో భారీ షెడ్లు, గోదాంలే అడ్డాలు

బొంగులూరు గేట్, మంగళపల్లి, బడంపేట్, ఆదిబట్ల, నాదర్గుల్, జల్పల్లి, కాటేదాన్, మహేశ్వరం, ఆమనగల్, కల్వకుర్తి, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, పురానాపూల్, నాగోల్, బండ్లగూడ, తుర్కయంజాల్, షామీర్‌పేట్, గజ్వేల్, రామవరం, ఘట్‌కేసర్, భువనగిరి, మౌలాలి, మల్కాజిగిరి తదితర ప్రాంతాల్లో భారీ షెడ్లు, గోదాంలలో బియ్యం నిల్వలు ఉన్నాయనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ఆయా ప్రాంతాల్లో గోదాంల కార్యకలాపాలపై సివిల్ సప్లై అధికారులకు, స్థానిక పోలీసులకు పూర్తిస్థాయి సమాచారం ఉండి కూడా చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆర్థిక లావాదేవీలే కారణమన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండి సమగ్ర తనిఖీలు చేపడితే అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు గుట్టు బయటపడే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

పత్రికల్లో కథనాలు వచ్చినా కదలని యంత్రాంగం

కొంతమంది రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల కనుసైకిల్లో జరిగే

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పలు సందర్భాల్లో పత్రికల్లో కథనాలు వెలువడుతున్నప్పటికీ పలు శాఖల అధికారుల్లో ఆశించిన స్థాయిలో కదలిక కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ అధికారులు అప్పుడప్పుడు దాడులు నిర్వహించి కొంత బియ్యం పట్టుకోవడం మినహా, ఈ అక్రమ వ్యాపారం మూలాలను ఎందుకు ఛేదించలేకపోతున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణ చేస్తున్న వాళ్లపై ఐదు కేసుల పైనే ఉన్న వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటో ఉన్నతాధికారులకే తెలియాలి. చిన్న స్థాయి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటే సరిపోతుందా.? పెద్ద మొత్తంలో బియ్యం నిల్వ చేస్తున్న గోదాంల యజమానులు, సరఫరాదారులపై విచారణ ఎందుకు జరగడం లేదని, రాత్రి, తెల్లవారుజాము 3 గంటల తర్వాత రోడ్లపై రేషన్ బియ్యం సరఫరా జరుగుతుంటే అధికారులు తనిఖీలు చేయకపోవడం వల్ల బాధ్యతరాహిత్యానికి నిర్దర్శనమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

పేదల బియ్యం అక్రమార్కుల పాలు

రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా రవాణా మార్గాలపై నిఘా, గోదాంల తనిఖీలు, నిల్వల రికార్డుల పరిశీలన, రీ ప్యాకింగ్ కేంద్రాల గుర్తింపు చేపట్టాల్సిన బాధ్యత సివిల్ సప్లై శాఖపై ఉంది. అక్రమ రవాణాకు సహకరిస్తున్న వారెవరైనా కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలతో సంయుక్త దాడులు నిర్వహించాలి. పత్రికలో కథనాలు వచ్చిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు చోద్యం చూడడం వెనక ముందుగానే వాళ్లకు కావలసింది అందాయ అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పేదల కడుపు నింపాల్సిన బియ్యం అక్రమార్కుల గోదాంలలో ఎందుకు మూలుగుతోంది.? అధికారుల నిఘా ఎక్కడ.? టాస్క్‌ఫోర్స్ దాడులు నిజంగానే అక్రమ దందాకు అడ్డుకట్ట వేస్తున్నాయా.? లేక దాడుల పేరుతో కాలయాపన చేస్తున్నారా.? సివిల్ సప్లై శాఖ మంత్రి, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి రేషన్ బియ్యం అక్రమ రవాణా మాఫియాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

భారీ షెడ్ నిర్మాణంపై అధికారుల దృష్టి పడేనా?





- సాయి ప్రియ కాలనీలో నిర్మాణ పనులపై స్థానికుల ఆందోళన
- అనుమతుల వివరాలు బహిర్గతం చేయాలని విజ్ఞప్తి
- ఉల్లంఘనలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్ సాయి ప్రియ కాలనీలో చేపడుతున్న భారీ షెడ్ నిర్మాణం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్మాణానికి సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందారా? మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగానే పనులు చేపడుతున్నారా? అన్న సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. భారీ విస్తీర్ణంలో నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అనుమతులపై అధికారుల స్పష్టత ఏదీ?

సదరు నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, భూమి వినియోగం, వాణిజ్య కార్యకలాపాలకు వర్తించే నిబంధనలను పాటిస్తున్నారా లేదా అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నట్లు తేలితే మున్సిపల్ ఆదాయానికి గండి పడటంతో పాటు పట్టణ ప్రణాళిక వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. సామాన్యులు చిన్నపాటి నిర్మాణాలకు సైతం అనుమతులు పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, భారీ షెడ్ నిర్మాణం విషయంలో అధికారుల పర్యవేక్షణ ఎక్కడుందంటూ ప్రశ్నిస్తున్నారు.

డిప్యూటీ కమిషనర్ తక్షణమే స్పందించాలి!

సాయి ప్రియ కాలనీలో కొనసాగుతున్న భారీ షెడ్ నిర్మాణంపై కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్మాణ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అనుమతులు, భూమి వినియోగం, నిర్మాణ నిబంధనలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాల విషయంలో ఎలాంటి ఉపేక్ష లేకుండా పారదర్శకంగా వ్యవహరించి, మున్సిపల్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రెండు పార్కులను కాపాడిన హైడ్రా కొనసాగుతున్న అక్రమ బోర్ల తొలగింపు

హైదరాబాద్, నవంబర్ 03: జన తెలంగాణ

పార్కుల ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూరు విలేజ్‌లోని మంజీరా కాలనీలో ఆక్రమణకు గురైన 577 గజాల పార్కును హైడ్రా కాపాడింది. గ్రామపంచాయతీ లేఔట్‌లో పార్కుగా చూపించిన స్థలాన్ని తిరిగి ప్లాట్లుగా విక్రయించేశారు. అక్కడ ప్లాట్లు కొన్న వారు ప్రహరీ నిర్మించి నిర్మాణానికి సిద్ధమౌతుండగా.. మంజీరా కాలనీ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో పిర్యాదు చేశారు. స్థానిక మున్సిపల్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని హైడ్రా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి.. లే ఔట్ ప్రకారం పార్కుగా హైడ్రా నిర్ధారించింది. మంగళవారం ఈ మేరకు అక్కడ నిర్మించిన ప్రహరీలను తొలగించి పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను చేసింది. అలాగే చుట్టూ ఫెన్సింగ్ వేసింది.

చెంగిచెర్లలో పార్కుకు హైడ్రా ఫెన్సింగ్

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం చెంగిచెర్లలోని శ్రీ లక్ష్మీనగర్ కాలనీలో ప్రజావసరాలతో పాటు పార్కు కోసం కేటాయించిన 639 చదరపు గజాల స్థలాన్నిహైడ్రా పరిరక్షించింది. ఈ స్థలాన్ని ప్లాట్లుగా చేసి విక్రయించేయగా.. కొన్న వారు ప్రికాస్ట్ వాల్స్ నిర్మించారు. ఇదే విషయాన్ని హైడ్రా ప్రజావాణిలో అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్లు 33/3, 33/4లోని గ్రామ పంచాయతీ లేఅవుట్‌లో మొత్తం 67 ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు.లేఅవుట్‌లో రోడ్లు, నివాస భవనాలు ఇప్పటికే రాగా.. కొన్ని ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ అనుమతులు కూడా వచ్చాయి. గ్రామ పంచాయతీ లేఅవుట్ ప్రకారం ప్లాట్ నంబర్లు 37, 38, 39లను పార్కుతో పాటు ప్రజాప్రయోజనాల కోసం కేటాయించినట్లు అధికారులు నిర్ధారించారు. మంగళవారం ఈ మేరకు హైడ్రా రంగంలోకి దిగి.. ప్రహరీలను తొలగించింది. 639 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసింది. పార్కుతో పాటు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

అక్రమ బోర్లపై కొనసాగుతున్న హైడ్రా చర్యలు..

అక్రమ బోర్లపై హైడ్రా చర్యలు కొనసాగుతున్నాయి. తెల్లాపూర్‌లో మంగళవారం కూడా హైడ్రా దాడులు నిర్వహించి 3 బోర్లతో పాటు.. 3 సంపులను హైడ్రా తొలగించింది. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం, తెల్లాపూర్ విలేజ్‌లో 7 బోర్లు, 6 వాటర్ సంపులను తొలగించిన విషయం విధితమే. మంగళవారం కూడా ఆ ప్రాంతంలోనే తనిఖీలు ముమ్మరం చేసి మరో 3 బోర్లు, 3 సంపులను హైడ్రా తొలగించింది. అక్రమ బోర్లపై వస్తున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తొలగించే కార్యక్రమాన్ని హైడ్రా కొనసాగిస్తోంది.

డబ్బులు ఇవ్వండి మీకు పనిచేస్తాం

డబ్బుల రూపంలో గిఫ్టులుగా అధికారులకు లంచం

వ్యాపారస్తుల నుండి మున్సిపల్ అధికారులు దండిగా వసూళ్ల దందా

తెలంగాణ మాల సంఘం రాష్ట్ర నాయకులు జగదీష్ ఆరోపణ

సైబరాబాద్ నవంబరు 3 జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి 45 సర్కిల్ లో ఈ దీపావళి పండక్కు వ్యాపారస్తుల నుండి టపాకాయల దుకాణం పెట్టుకోవడానికి ట్రేడ్ లైసెన్స్ కు భారీగా వసుల దందా చేస్తున్నట్లు తెలంగాణ మాల సంఘం రాష్ట్ర నాయకులు జగదీష్ ఆరోపించారు

45 మున్సిపల్ సర్కిల్ లో వ్యాపారులకు దీపావళి ట్రేడ్ లైసెన్స్ ఇస్తున్న అధికారి అవినాష్ జోరుగా వసుళ్ళ దందా చేస్తున్నట్లు ప

ఆరోపించారు .ఈ ట్రేడ్ లైసెన్సు అధికారికి డబ్బులు ఇస్తే ప్రజల గురించి , ఆలోచించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులను పట్టించుకోకుండా వారి వద్ద నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తూ ట్రేడ్ లైసెన్స్ ఇస్తునార్ధని పై అధికారులకు డబ్బుల సంచులు ముట్ట చెబుతున్నాడని ఆయన మండిపడ్డారు. దీపావళి పండక్కు హై టెన్షన్ కరెంటు వైర్ల కింద టపాకాయల దుకాణం పెట్టుకోవడానికి వ్యాపారుల వద్ద నుండి అధికంగా డబ్బులు తీసుకుని అనుమతి ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడని దీపావళి పండుగ సందర్భంగా వ్యాపారులు ఇతనికి డబ్బుల రూపంలో గిఫ్టులుగా ముట్ట చెబుతున్నారని తెలిపారు .45 మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు చెప్పిన నిద్రమత్తులో ఉంటున్నాడని చాటు మార్గంగా వచ్చే లంచాలకు అలవాటు పడి ప్రజా సమస్యలు గాలికి వదిలేస్తూ చెలగాటం ఆడుతున్నడని ఆరోపించారు. ఈ 45 మున్సిపాల్ సర్కిల్ లో అధికారులకు డబ్బులు ఇస్తే ప్రజల ప్రాణాల కు ప్రమాదం అని తెలిసిన ట్రేడ్ లైసెన్స్ పనులు చేస్తున్నారని వీరిపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

వీబీజీ రామ్‌జీలో ఆల్‌టైమ్ రికార్డు

ఒకే రోజు ఐదు లక్షలకు పైగా కూలీలకు ఉపాధి

ఉపాధి హామీ చరిత్రలోనే నవంబర్ తొలిసారి ఈ స్థాయిలో పని కల్పన

ఇదే స్ఫూర్తితో మరిన్ని పనిదినాలు కల్పించాలి: మంత్రి సీతక్క

హైదరాబాద్, నవంబర్ 3: జన తెలంగాణ

వీబీజీ రామ్‌జీ పథకం అమలులో తెలంగాణ సరికొత్త రికార్డు సృష్టించింది. నవంబర్ 3న రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలకు పైగా కూలీలకు ఒకే రోజు ఉపాధి కల్పించడం విశేషం. ఈ స్థాయిలో ఒకే రోజున కూలీలకు పని కల్పించడం ఇదే తొలిసారి. ఈ రికార్డును కొనసాగిస్తూ, రానున్న రోజుల్లో మరిన్ని పనిదినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు గ్రామాల్లో జల సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టే పనులు, నీటి వనరుల అభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతం వంటి పనులను చేపట్టాలని స్పష్టం చేశారు.

కూలీలకు ఉపాధి కల్పించడం, నీటి వనరులను సంరక్షించడం, గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే శాశ్వత ఆస్తులను సృష్టించడం అనే మూడు లక్ష్యాలతో ఉపాధి హామీ పనులు కొనసాగాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

ప్రతి గ్రామంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి, కూలీలకు నిరంతరం పని లభించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఉపాధి కల్పనతో గ్రామీణ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించడంతోపాటు గ్రామాల అభివృద్ధికి కూడా దోహదపడేలా పనుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి పేర్కొన్నారు.

లక్షా 19వేల ఓట్ల ఆధిక్యంలో విశాఖ తెదేపా మేయర్ అభ్యర్థి

విశాఖపట్నం: ఏపీలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ విశాఖపట్నంలో తెదేపా దూసుకెళ్తోంది. నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాల్లో ఆ పార్టీకి చెందిన మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణి..సమీప వైకాపా అభ్యర్థి వరుదు కల్యాణి కంటే 1,19,683 ఓట్ల అధిక్యంలో దూసుకెళ్తున్నారు. ఇప్పటి వరకు 4,36,676 ఓట్లు లెక్కించగా.. తెదేపా (ఎన్డీ) అభ్యర్థికి 2,56,881, వైకాపా 1,37,194, కాంగ్రెస్ 5,434, ఇతరులు 37,163 ఓట్లు సాధించారు. విశాఖలో మొత్తం 120 డివిజన్లకు గానూ తెదేపా – 27, జనసేన – 10, భాజపా – 5, వైకాపా – 4, ఇతరులు – 2 చోట్ల విజయం సాధించారు. ఇప్పటివరకు 42 డివిజన్లలో గెలుపొందగా, మరో 24 డివిజన్లలో కూటమి అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు.



RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 04, 2026

అధిక ధరకు బియ్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు,

- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, విద్యాసంస్థల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అధిక ధరలకు బియ్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం మెయిన్ రోడ్డులో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు లోబడి బియ్యం విక్రయాలు జరిపేందుకు వీలుగా శ్రీనాథ్ ట్రేడర్స్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి, సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరలకు మించి అమ్మకాలు జరుపకూడదని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బి.పి.టి, హెచ్.ఎం.టి. తదితర రకాల బియ్యంను ప్రభుత్వ నిర్దేశిత ధరలకు అందించేందుకు గజానన్ ఇండస్ట్రీస్ ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు.

26 కిలోల బరువుతో కూడిన ప్రీమియం క్వాలిటీ బి.పి.టి. రా రైస్ బ్యాగ్ ను 1430 రూపాయలు, హెచ్.ఎం.టి స్టీమ్ రకం బియ్యం బస్తా 1898 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని చున్నంబట్టివాడ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.జైపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. నిర్ణీత మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, హాజరు రిజిస్టర్ను తనిఖీ చేసి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాలను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఎంపిసి విద్యార్థులకు గణిత బోధన జరుగుతున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థినులకు మంజూరైన పడకలు, పరుపులను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

అనంతరం చెన్నూర్ మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ను తనిఖీ చేసి, ఉపాధ్యాయులు సమయానికి విధులకు హాజరుకావాలని, విద్యార్థుల హాజరు శాతం, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వంటశాలను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థినులకు మంజూరైన పడకలు, పరుపులను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రమణమ్మ కుటుంబానికి అండగా నిలిచిన పాపిశెట్టి రామ్



ఆమనగల్ మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన (రమణమ్మ). నిన్న రాత్రి. శివైక్యం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రామ్ వెంటనే శెట్టిపల్లి గ్రామానికి వెళ్లి రమణమ్మ.కుటుంబ సభ్యులను పరామర్శించారు..

ఈ సందర్భంగా రమణమ్మ. భర్తను ఓదార్చి, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతేకాకుండా వారి కుటుంబానికి అండగా నిలుస్తూ.. తన వంతు ఆర్థిక సహాయాన్ని రమణమ్మ గారి భర్తకు అందజేశారు. కష్టసమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటుకున్నారు... ఈ కార్యక్రమంలో రామ్ మిత్ర మండలి సభ్యులు. నూతన గంటి భాస్కర్. శ్రీను నాయక్. రమేష్. బుజ్జంగం. మరియు గ్రామ పెద్దలు.. వెంకటేష్. జంగయ్య. మల్లేష్. కుమార్. రాములు.కేసయ్య. రమేష్. సాయిలయ్య. మహేష్. చిన్న. యాదయ్య. తదితరులు పాల్గొన్నారు

జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేతకు జేఏసీ మద్దతు





- అఖిలపక్ష కార్యాచరణకు స్వాగతం..

శాశ్వత పరిష్కారమే లక్ష్యం

జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత కోసం అఖిలపక్షం ప్రకటించిన కార్యాచరణ ప్రణాళికను జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ (జేఏసీ) స్వాగతిస్తున్నట్లు కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ తెలిపారు.నాగారంలోని ఎంవైఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ప్రకటించిన కార్యాచరణపై వారు స్పందించారు. వారం రోజుల తర్వాత జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. 109 రోజుల కార్యాచరణను 30 రోజుల్లోనే ముందుకు తీసుకెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.గత 27 ఏళ్లుగా పరిష్కారం కాని డంపింగ్ యార్డు సమస్యపై అధికార పార్టీ చొరవ తీసుకుని అఖిలపక్ష సమావేశం నిర్వహించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. ఈ సమస్యను రాజకీయ కోణంలో కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య, ఆర్థిక, శారీరక, మానసిక ఇబ్బందుల కోణంలో చూడాలని కోరారు.ఈ సందర్భంగా 12 డిమాండ్లతో కూడిన తమ వైఖరి పత్రాన్ని అఖిలపక్షానికి అందజేసినట్లు తెలిపారు. డంపింగ్ యార్డును ఆధునీకరణ పేరుతో అక్కడే కొనసాగించకుండా శాశ్వతంగా ఎత్తివేస్తామని అసెంబ్లీలో ప్రకటించి, సంబంధిత జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లక్షల టన్నుల పాత చెత్తను 12 నెలల్లో బయోమైనింగ్ ద్వారా తొలగించి, ఆ ప్రాంతాన్ని బయోడైవర్సిటీ పార్కుగా అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే డంపింగ్ యార్డు పరిసర 15 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు, రూ.20 లక్షల ఉచిత ఆరోగ్య బీమా, బాధితులకు ఆస్తి పన్ను మినహాయింపు, రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు, మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 3,000 మంది వేస్ట్ వారియర్స్‌కు జీహెచ్ఎంసీ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు లేదా రూ.50 లక్షల పరిహార ప్యాకేజీ అందించాలని కోరినట్లు వెల్లడించారు.

అఖిలపక్షం ప్రకటించిన 109 రోజుల కార్యాచరణ కేవలం ప్రకటనకే పరిమితం కాకుండా డంపింగ్ యార్డు శాశ్వత ఎత్తివేతకు దోహదపడాలని జేఏసీ నాయకులు ఆకాంక్షించారు. ఈ పోరాటానికి తమ కమిటీ సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

అఖిలపక్షం ప్రకటించిన వారం రోజుల గడువులోగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజల భాగస్వామ్యంతో శాశ్వత అఖిలపక్ష సాధన కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రతి నెలా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించి డంపింగ్ యార్డు ఎత్తివేతకు ప్రభుత్వం వేగవంతమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు.

ఈ సమావేశానికి జేఏసీ కో-కన్వీనర్లు టీఆర్ఎస్‌కు చెందిన మేక లలిత యాదవ్, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ గద్దం సదానందం, సీపీఐ దర్శనం యాదగిరి, సీపీఎం శివన్నారాయణ, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ మహ్మద్ పాషామియా, బహుజన రక్షణ సమితి మహ్మద్ జావేద్, టీయూసీఐ వి.ప్రవీణ్, పీఓడబ్ల్యూ (విముక్తి) గడిపే సునీత, ఏఐటీయూసీ అంబాల ఎల్లయ్య, సీఐటీయూ నర్సింహులు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే, భూ భారతి పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి,

- రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్,



భూముల రీ సర్వే, భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), కలెక్టరేట్ పరిపాలన అధికారులతో విజిలెన్స్ కేసుల పురోగతి, భూదాన్ భూములు, భూముల రీ-సర్వే పురోగతి, హైకోర్టు కేసులు, భూ భారతి పథకంలో పాత, కొత్త పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, భూసేకరణకు సంబంధించిన అంశాలు, యూ ఎల్ సి భూములు, జీఓ నం.59, 76, 118 కింద పెండింగ్‌లో ఉన్న భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పురోగతి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్, మాట్లాడుతూ భూదాన్ భూములకు సంబంధించిన నివేదిక, భూముల రీసర్వే ప్రక్రియ పురోగతి, న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత కేసులు, భూసేకరణ అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. యు ఎల్ సి భూములు, జి.ఓ. 59, 76, 118 క్రింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి సంబంధిత దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతి వేగవంతం చేయాలని, భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో రీ సర్వే పనులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, భూభారతి పెండింగ్ దరఖాస్తులు నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. జి.ఓ. 59, 76, 118 క్రింద ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, బి, డి సెక్షన్ల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి బొండాల మాటున 8 పశువుల అక్రమ రవాణా!





- నంబర్ ప్లేట్ లేని టాటా ట్రాలీలో అమానుషంగా తరలింపు.. మరిపెడ పోలీసుల తనిఖీల్లో వెలుగులోకి అక్రమ దందా
- ముగ్గురు నిందితులపై కేసు నమోదు.. వాహనం సీజ్ -- పశువులకు వైద్య చికిత్స అందించి రక్షణ

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 3:

కొబ్బరి బొండాల మాటున పశువులను దాచిపెట్టి అక్రమంగా తరలిస్తున్న వ్యవహారం మరిపెడ పోలీసుల రాత్రి గస్తీలో వెలుగులోకి వచ్చింది. నంబర్ ప్లేట్ లేకుండా కొబ్బరి బొండాలతో వెళ్తున్న అనుమానాస్పద టాటా ట్రాలీని పెట్రోలింగ్ సిబ్బంది ఆపి తనిఖీ చేయగా, అందులో ఎనిమిది పశువులను అమానుషంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.మరిపెడ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు నరేష్, జి. శ్రీను రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన టాటా ట్రాలీని ఆపి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొబ్బరి బొండాల కింద కాళ్లు, మెడలకు తాళ్లతో కట్టివేసి కదలలేని స్థితిలో ఉంచిన ఆరు ఆవులు, రెండు కోడెగిత్తలు కలిపి మొత్తం ఎనిమిది పశువులను గుర్తించారు.పోలీసుల విచారణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లికి చెందిన గొర్ల శివ, యలమచిలీ శివ, బంగారి లచ్చన్న ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. అనకాపల్లి ప్రాంతం నుంచి పశువులను సేకరించి, కొబ్బరి బొండాల మాటున హైదరాబాద్‌లోని కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు.

గాయపడిన పశువులకు చికిత్స

పోలీసులు పశువులను రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. పశువైద్యుల ద్వారా అవసరమైన వైద్య చికిత్స అందించారు. గాయపడిన పశువులు ప్రస్తుతం కోలుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

ట్రాలీ సీజ్.. ముగ్గురిపై కేసు

పశువుల అక్రమ రవాణాకు ఉపయోగించిన టాటా ట్రాలీని పోలీసులు సీజ్ చేశారు. ముగ్గురు నిందితులపై పశువుల అక్రమ రవాణా, జంతువుల పట్ల క్రూరత్వానికి సంబంధించిన చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పశువుల అక్రమ రవాణాకు, జంతువుల పట్ల క్రూరత్వానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ ఎస్ఐ సతీష్ హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే పోలీసులకు

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి, విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించాలి,

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసి, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందిస్తున్న విద్యా, వసతి సౌకర్యాలు, సివిల్ పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు, తరగతి గదులు, వసతి గృహాలు, వంటగది, తాగునీటి సదుపాయాలు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు వేగం పెంచాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి, ఇతర సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. విద్యార్థుల వసతి గృహాలు, వంటగదిని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిశుభ్రత, నిర్వహణ తీరును సమీక్షించారు. నీటిని వృథాను అరికట్టాలని, ప్రతి నీటి బొట్టును బాధ్యతాయుతంగా వినియోగించాలని తెలిపారు. నీటి వృథాకు కారణమవుతున్న లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల వివరాల నమోదు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని, ఎఫ్ ఆర్ ఎస్ వివరాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రధాన భవనం వెలుపల లైటింగ్ సదుపాయం సరిగా లేని విషయాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఈ డబ్ల్యు ఐ డి సి ఎఈ బషీర్, పాఠశాల ఉపాధ్యాయులు,

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోవాలి



కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మట్టా మదన్ కుమార్ గౌడ్.పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మట్టా మదన్ కుమార్ గౌడ్ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకొని ఎన్నికల్లో బాధ్యతగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ కార్తిక్ కుమార్ గారిని కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన బీఎల్వో ఫారమ్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మట్టా విష్ణుగౌడ్, కుశా కుమార్, శశికుమార్, తానాషే యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా అదనపు డైరెక్టర్ ఇంట్లో సోదాలు.. భారీగా ఆస్తుల గుర్తింపు



హైదరాబాద్: మెప్మా అదనపు డైరెక్టర్ యాదగిరిరావుపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. అక్రమ మార్గాల్లో యాదగిరిరావు భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ అధికారులు తనిఖీల్లో గుర్తించారు. హైదరాబాద్, సూర్యాపేటలోని ఇళ్లు, కార్యాలయాలు, బ్యాంకు లాకర్లతో పాటు 10 ప్రాంతాల్లో సోదాలు చేసిన అధికారులు రూ.4.75 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. హైదరాబాద్, సూర్యాపేటలో 12 స్థలాలు, ఉప్పల్‌లో 2 ఫ్లాట్లు, రూ.2కోట్ల విలువైన మూడంతస్తుల భవనం, ఓ దుకాణం, సూర్యాపేట జిల్లాలో మరో ఇల్లు, 1,792.2 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి నగలు, బ్యాంకు ఖాతాల్లో రూ.32.30లక్షల నగదు, 2 లగ్జరీ కార్లు, 3 బైక్‌లు ఉన్నట్టు తనిఖీల్లో తేలింది. యదగిరిరావు కుమారుడి పెట్టుబడులకు సంబంధించిన వివరాలపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 04, 2026

కురవి మండలంలో ఆర్టీఏ కొరడా.. బడి పిల్లల వాహనాలపై ప్రత్యేక తనిఖీలు!

•ఓవర్‌లోడ్ ఆటోలు సీజ్.. సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు



కురవి/ మహబూబాబాద్, జిల్లా నవంబర్ 3 2026

మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా బడి పిల్లలను తరలించే ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాలు, పాఠశాల బస్సులపై రవాణా శాఖ అధికారులు వరుసగా రెండో రోజు తనిఖీలు కొనసాగిస్తున్నారు. కురవి మండల కేంద్రంలో వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) శంకర్ నాయక్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకుంటున్నారు.

ఓవర్‌లోడ్ వాహనాలు సీజ్

విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించుకొని వెళు న్న ఆటోలతో పాటు సరైన పత్రాలు లేని వాహనాలపై అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఆర్‌సీ, ఎఫ్‌సీ, పర్మిట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తున్నారు. పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా వాహన యజమానులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు.

తల్లిదండ్రులకు విజ్ఞప్తి

తల్లిదండ్రులు తమ పిల్లలను ఓవర్‌లోడ్ ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాల్లో పాఠశాలలకు పంపించవద్దు. వాహనంలో పరిమితికి మించి పిల్లలను ఎక్కిస్తున్నారా? డ్రైవర్‌కు సరైన డ్రైవింగ్ లైసెన్స్ ఉందా? వాహనానికి అవసరమైన పత్రాలు ఉన్నాయా? అనే విషయాలను పరిశీలించాలి. పిల్లలను సురక్షితంగా పాఠశాలకు పంపించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత.

పాఠశాలల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలి

పాఠశాలలకు విద్యార్థులను తీసుకువచ్చే ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాలు, ఇతర రవాణా వాహనాలకు అవసరమైన అన్ని పత్రాలు ఉన్నాయో లేదో యాజమాన్యాలు తప్పనిసరిగా తనిఖీ చేయాలి. డ్రైవర్లకు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉందో లేదో నిర్ధారించుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాహనాలకే విద్యార్థులను తరలించే బాధ్యత అప్పగించాలి. విద్యార్థుల భద్రతను విస్మరించవద్దని సూచిస్తున్నారు.

వర్షాకాలంలో మరింత అప్రమత్తత అవసరం

వర్షాల సమయంలో కరకట్టలు, చెరువు కట్టలు, బురద రహదారులు, జారుడు మార్గాల్లో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలి. వర్షం కారణంగా టైర్లు జారిపోయే ప్రమాదం ఉంది. వాహనం అదుపు తప్పడం, బ్రేకులు సరిగా పనిచేయకపోవడం వంటి పరిస్థితులు ఎదురుకావచ్చు. ముఖ్యంగా బడి పిల్లలను తీసుకెళ్లే వాహనాల డ్రైవర్లు వేగాన్ని తగ్గించి, రహదారి పరిస్థితులను గమనిస్తూ ప్రయాణించాలి.

ఈ ప్రత్యేక తనిఖీల కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు ఎన్. వెంకట్ రెడ్డి, ఖాసీం, సుందర్‌లాల్ పాల్గొని వాహనాలను తనిఖీ చేస్తూ నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యంగా రవాణా నిబంధనలు పాటించాలని, తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు, వాహన యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రవాణా శాఖ అధికారులు సూచిస్తున్నారు.

మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం.



పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల నమోదు ప్రక్రియ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నమోదు చేయించే కార్యక్రమాన్ని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు తోలెం కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.మండల పరిధిలోని తోగ్గూడెం, పినపాక తదితర ఏజెన్సీ గ్రామీణ పంచాయతీలలో కాంగ్రెస్ నాయకులు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులను సమాయత్తం చేస్తూ నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. అర్హత కలిగిన విద్యావంతులను, యువతను అభినందిస్తూ ఓటు హక్కు ప్రాముఖ్యత వివరించి దరఖాస్తులు చేయించేందుకు కృషి చేశారు. అలాగే మండలంలోని పలు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపక బృందాలతో సంభాషణలు జరిపారు.

- సర్వోత్తమ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి :పేరం వెంకటేశ్వర్లు.

కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి ప్రజాసేవకుడని వారి విజయ సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు కోరారు. పోరాట పటిమ కలిగిన వ్యక్తిని శాసనమండలికి పంపడం ద్వారా విద్యావంతుల గొంతుకను చట్టసభలలో వినబడేలా చేయవచ్చని ఆకాంక్షించారు. సర్వోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయాన్ని చేకూర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పట్టభద్రుడిపై ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సభ్యులు మద్దెల సమ్మయ్య, స్థానిక సర్పంచ్‌లు పూనెం వెంకటేశ్వర్లు, అరిగెల అలివేలు, మట్టా బాబురావు, వాగబోయిన చంద్రరావు, ఉపసర్పంచ్‌లు అచ్చా నవీన్, కొడం రామ్మోహన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిట్టిమల్ల ప్రసాద్, ఆత్మ కమిటీ ప్రతినిధి చిట్టిమల్ల సతీష్ , వార్డు సభ్యులు జాన్ బాబు, కోరం భూషణం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వతంత్ర రెడ్డి, డొంకెన సాంబశివరావు, కొంపెల్లి మల్లేష్, బండారు గిరి ప్రసాద్, పాయం రామయ్య, కొమరం నగేష్, శ్రీను, సల్లూరి లక్ష్మయ్య, అనిపెద్ది వినోద్, రేగళ్ల జగన్, అనిల్, కృష్ణ, రాజేష్, నవీన్,లతో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు

యువత అన్ని రంగాలలో రాణించాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





యువత అన్ని రంగాలలో ముందుండాలని, దేశ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు--2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవాలలో భాగంగా జానపద నృత్యాలు, జానపద గీతాలు, వీధి నాటకాలు, చిత్రలేఖనం, కవితా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని, ఇలాంటి పోటీలు యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. జిల్లా స్థాయిలో ఆయా విభాగాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారు జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య మాట్లాడుతూ యువతలోని సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు యువజనోత్సవాలు మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. యువతీ యువకులు జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటున్న విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించాలని ఆకాంక్షించారు. యువత తమలోని నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సామాజిక సేవా కార్యక్రమాలలో విశేషంగా సేవలందించిన యువజన సంఘాల ప్రతినిధులను సన్మానించారు. అనంతరం వివిధ కేటగిరీలలో పోటీలలో పాల్గొని మొదటి మూడు స్థానాలలో నిలిచిన విజేతలకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి రవికృష్ణ, సంబంధిత అధికారులు, యువతీ, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేట్ లకు వి బి జీ రామ్ జీ చట్టంపై శిక్షణ కార్యక్రమం, బాధ్యతలు, పనుల నిర్వహణపై అవగాహన కల్పించిన ఎంపీడీవో డి. వీణ,





భీమారం మండలానికి చెందిన 20 మంది మేట్ లకు వి బి జీ రామ్ జీ, చట్టంపై మంగళవారం రోజున భీమారం ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా భీమారం మండల ఎంపీడీవో డి. వీణ, మాట్లాడుతూ వి బి జీ రామ్ జీ, చట్టంలోని ప్రధాన అంశాలు, మేట్ ల బాధ్యతలు, విధులపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు, ముఖ్యంగా మేట్ లు నిర్వహించాల్సిన విధులు, గ్రామాల్లో చేపట్టవలసిన పనులు, ఎల్ నినో, ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చేపట్టవలసిన పనులు, కూలీలకు నోటిఫైడ్ వేతన రేటు ఏ విధంగా అందుతుందనే అంశాలను వివరించారు, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు

యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే పంటలు సాగు చేయాలి

సాగుభూమి, నీటి సంరక్షణపై రైతులకు అవగాహన



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం 'కేత్ బచావో అభియాన్' (సాగుభూమి సంరక్షణ) కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జె. బాబు పాల్గొని సాగుభూమి, నీటి పరిరక్షణ విధానాలు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం, పంటలపై దాని ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.పెసర, మినుము, శనగ వంటి పప్పుధాన్యాలు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, కుసుమ, నువ్వులు, ఆముదం వంటి నూనెగింజల పంటలతో పాటు నీటి ఎద్దడిని తట్టుకునే జొన్న, సజ్జ పంటలు సాగు చేయాలని తెలిపారు. కొంత నీటి వసతి ఉన్న రైతులు కూరగాయల పంటలను ఎంచుకోవాలని సూచించారు.

క్షయ వ్యాధి నివారణలో ఆశా కార్యకర్తలదే కీలక పాత్ర : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్.

- గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి అనుమానితులను గుర్తించాలి.

- బాధితులకు సకాలంలో పరీక్షలు, పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలి.



క్షయ వ్యాధి నిర్మూలనకు ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ సూచించారు. మంగళవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి సరైన సమయంలో పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందేలా కృషి చేయాలని సూచించారు.క్షయ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అవకాశం ఉన్నందున ఆశా కార్యకర్తలు గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. వారిని సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి కఫ పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించేలా చూడాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు అందేలా పర్యవేక్షించాలన్నారు. సాధారణ ప్రసవాల సమయంలో నవజాత శిశువులకు అందించాల్సిన వైద్య సేవలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆశా కార్యకర్తలకు వివరించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు సంపూర్ణ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల వైద్య సేవలు అందించే కేంద్రం కావడంతో వైద్యాధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్‌తో పాటు జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి మోహన్, సామాజిక ఆరోగ్య అధికారి సత్యావతి, నేత్ర వైద్య అధికారి జి. సంజీవరావు, ప్రజారోగ్య నర్సు దేవమ్మ, సహాయక నర్సులు, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కూడా పాఠశాలలకు సెలవు



మురసు తుఫాన్ ప్రభావంతో పల్నాడు జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు నేడు అనగా 4.11.2026 బుధవారం కూడా సెలవు ప్రకటించడమైనది. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశాల మేరకు పరిహార సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వెంటనే తెలియజేయాలని డిప్యూటీ డిఈవోలు, ఎంఈఓ లు, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

తుఫాన్ నేపథ్యంలో ఉచిత బియ్యం పంపిణీ

•కేపీ పాలెం, పేరుపాలెం గ్రామాలకు 25 కేజీలు
•మిగిలిన గ్రామాలకు 10 కేజీలు
•మొగల్తూరు మండల ప్రజలకు ఎమ్మార్వో ఫరూక్ విజ్ఞప్తి



తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం అండగా నిలిచేందుకు ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. మొగల్తూరు మండల పరిధిలోని కేపీ పాలెం, పేరుపాలెం గ్రామాల ప్రజలకు ఒక్కొక్క రేషన్ కార్డు పై 25 కేజీల బియ్యం పంపిణీ చేయనున్నారు. మండలంలోని మిగిలిన గ్రామాల ప్రజలకు ఒక్కొక్క రేషన్ కార్డు పై 10 కేజీల చొప్పున ఉచిత బియ్యం అందించనున్నారు. ప్రతినెల సరఫరా చేసే రేషన్ బియ్యం తో పాటు అదనంగా వీటిని అందించనున్నారు. తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మొగల్తూరు మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) ఫరూక్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా అధికారుల సూచనలు పాటించాలని, పంపిణీ కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు.

ఎన్నికల విధుల సన్నాహాలు వేగవంతం



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తయింది. మొన్న 167 మంది, నిన్న 9 మంది కలిపి మొత్తం 176 మంది సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్ ఎన్నికను వినియోగించుకున్నారని రిటర్నింగ్ ఆఫీసర్ సీహెచ్ శిరీష తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ స్కూల్‌లో కౌంటింగ్ సిబ్బందికి, ఎంపీడీవో కార్యాలయంలో జోనల్, రూట్ మరియు డిస్ట్రిబ్యూషన్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా, బుధవారం పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

‘రామాయణ’కి పైరసీ ముప్పు.. కీలక ఆదేశాలిచ్చిన బాంబే హైకోర్టు



నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం ‘రామాయణ’ . నవంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి పైరసీ ముప్పు లేకుండా బాంబే హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పైరసీ నుంచి రక్షణ కల్పించాలంటూ గాడ్‌పవర్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. సినిమాను రికార్డు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం, స్ట్రీమింగ్ చేయడంపై నిషేధం విధించింది. అనధికారిక లింకులు, మిర్రర్ వెబ్‌సైట్లను గుర్తించి తొలగించాలని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు, సామాజిక మాధ్యమ సంస్థలను కోర్టు ఆదేశించింది. పైరసీ కంటెంట్‌కు సంబంధించిన సమాచారం అందిన వెంటనే వాటిని బ్లాక్ చేయడం, తొలగించడం వంటి చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ మాధవ్ జమ్దార్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ‘రామాయణ’ తొలి భాగాన్ని రూ.2 వేల కోట్ల వ్యయంతో నిర్మించినట్లు విచారణ సందర్భంగా మేకర్స్ కోర్టుకు వెల్లడించారు. ఈ చిత్రం రెండు భాగాలకు కలిపి రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు వెల్లడించారు. ప్రివ్యూ ప్రదర్శనల్లోనూ కఠినమైన ఒప్పందాలు అమలు చేసినప్పటికీ.. రెండు ట్రైలర్లను కొందరు రహస్యంగా రికార్డు చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఇలాగే, మళ్లీ పైరసీ చేసే అవకాశం ఉందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్ 16న జరగనుంది.

గన్ పౌడర్ సువాసనలో వికసించిన గులాబీలు



‘నా లక్ష్యం నా ప్రియురాలే..’ అని ప్రపంచానికి చెబుతూ రొమాంటిక్ గీతంతో ప్రేయసితో కలిసి సముద్ర తీరాన పాటలు పాడుకుంటున్నారు బాలీవుడ్ అగ్రహీరో షారుక్ ఖాన్. ఆయన.. కథానాయిక దీపికా పదుకొణె జంటగా ‘కింగ్’ చిత్రం తెరకెక్కుతోంది. సోమవారం షారుక్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఈ సినిమా నుంచి ‘తూ మిల్ జాయే’ గీతాన్ని విడుదల చేసింది చిత్రబృందం. ‘ఈ ప్రేమ యుగం కేవలం అదృష్టవంతుల కోసమే.. ఇక్కడ గన్ పౌడర్ సువాసనలో గులాబీలు వికసిస్తాయి’ అనే క్యాప్షన్‌తో ఇన్‌స్టాలో ఈ పాటని విడుదల చేసింది. ‘ఒకవేళ నువ్వు నాకు దొరికితే.. నా మనసుకి శాంతి.. నా ప్రాణాన్ని నీకు ఇస్తాను.. నీవల్ల అయితే హృదయమనే నదిని దాటు’ అంటూ హీరోహీరోయిన్ల మధ్య కెమిస్ట్రీతో సాగుతోంది ఈ పాట. అర్జిత్ సింగ్, మధుబంటి బాగ్చి, ఎడ్ షీరన్ ఆలపించిన ఈ గీతాన్ని సచిన్- జిగర్ స్వరపరిచారు. కుమార్ సాహిత్యం అందించారు. గౌరీ ఖాన్, మమతా ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకుడు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 24న థియేటర్లలో విడుదల కానుంది.

ప్రతి అమ్మాయికీ కనెక్ట్ అయ్యే.. అ



“థియేటర్లో కూర్చున్న ప్రేక్షకులకు ఎక్కడా ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టించకుండా సాగే సినిమా ‘అ” అన్నారు హీరో రాహుల్ విజయ్. అయన.. అర్చనా అయ్యర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని సాయి బాలి తెరకెక్కించారు. కనకరావు తొనంగి, అభిషేక్ కే, గ్యారీ బీహెచ్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 12న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ట్రైలర్ విడుదల చేశారు. దర్శకురాలు నందినీ రెడ్డి, నిర్మాత వంశీ నందిపాటి, హీరో ఆకాశ్ పూరి, కథానాయికలు శివానీ రాజశేఖర్, శివాత్మిక రాజశేఖర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. “ప్రతి అమ్మాయికీ కనెక్ట్ అయ్యే కథ ఇది” అన్నారు నటి అర్చనా అయ్యర్. రాహుల్ విజయ్ మాట్లాడుతూ.. “ఇది డార్క్ క్రైమ్ జానర్‌లో సాగే సినిమా. కథంతా అర్చన పాత్ర చుట్టూనే తిరుగుతుంది” అన్నారు.

ఓ మాతా రే.. మైసా రే



ఈ దసరాకి ‘రణబాలి’తో ప్రేక్షకుల్ని పలకరించారు నటి రష్మిక. ఇప్పుడీ నవంబరులో ‘మైసా’తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆమె టైటిల్ పాత్రలో నటించిన ఈ పాన్ ఇండియా సినిమాని రవీంద్ర పుల్లె తెరకెక్కించారు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ నిర్మించింది. ఈశ్వరీ రావు, రావు రమేశ్, గురు సోమసుందరం తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం “ఓ మాతా రే.. మైసా రే..” అంటూ సాగిన ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. జేక్స్ బిజోయ్ స్వరపరిచిన ఈ గీతానికి సుద్దాల అశోక్ తేజ సాహిత్యమందించగా.. సింధూజ శ్రీనివాసన్ ఆలపించారు. బృందా మాస్టర్ నృత్యరీతులు సమకూర్చారు. ఈ పాటలో రష్మిక కనిపించిన తీరు.. ఆమె వేసిన ఆవేశభరితమైన స్టెప్పులు ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమాలో తను శక్తిమంతమైన గిరిజన గోండు యువతిగా కనిపించనున్నారు.

డేర్ డెవిల్‌లో శ్రీలీల

వైవిధ్యమైన కథలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తూ... వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయిక శ్రీలీల. తాజాగా ఆమె ఖాతాలో మరో తమిళ ప్రాజెక్ట్ చేరింది. అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ ముఖ్య పాత్రధారిగా తెరకెక్కుతున్న ‘దేర్ డెవిల్’ సినిమాలో ఆమె కథానాయికగా నటించనున్నారు. ఎప్పట్నుంచో ప్రచారంలో ఉన్న ఈ చిత్రం ఎట్టకేలకు చిత్రీకరణ ప్రారంభించుకుంది. సోమవారం ఈ సినిమాని అధికారికంగా ప్రారంభించినట్లు చిత్రబృందం సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించింది. ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ హిట్ తర్వాత అజిత్.. దర్శకుడు అధిక్ రవిచంద్రన్‌ల కలయికలో వస్తోన్న చిత్రమిది. ఇందులో ఉన్ని ముకుందన్, పార్థిబన్, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాని అజిత్ భార్య శాలిని అజిత్ కుమార్ బ్రేవ్‌హార్ట్స్ ప్రొడక్షన్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

ఇది నాకెంతో ప్రత్యేకమైన సినిమా: సూర్య



సూర్య కథానాయకుడిగా జీతూ మాధవన్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ కామెడీ చిత్రం ‘సీన్’ . నజ్రియా కథానాయికగా నటిస్తున్నారు. నస్లేన్ కీలక పాత్ర పోషించారు. ఈ మూవీ దీపావళి కానుకగా నవంబరు 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ సోమవారం రాత్రి ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్య మాట్లాడుతూ.. “ ‘సీన్’ నాకెంతో ప్రత్యేకమైన సినిమా. ఈ ఏడాది నా నుంచి వస్తున్న మూడో చిత్రమిది. జీతూ గత చిత్రాలు ‘రోమాంచకం’, ‘ఆవేశం’లాగే ఇది కూడా అద్భుతంగా ఉంటుంది ” అని అన్నారు

మిస్ కాళికా మిస్సింగ్ ట్రైలర్ విడుదల



జన తెలంగాణ సినిమా

కొన్ని సినిమా టైటిల్స్ చూస్తుంటే వెరైటీగా ఉంటాయి. గమ్మత్తుగా అనిపిస్తాయి. అటువంటి గమ్మత్తైన టైటిల్తో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమా “మిస్ కాళికా మిస్సింగ్”

జె ఎస్ వి వి ఎంటర్ టైన్ మెంట్స్ మరియు ఎస్ఎస్ ఆర్ట్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం “మిస్ కాళికా మిస్సింగ్”. సత్య ధనేకుల దర్శకత్వంలో రామకృష్ణ, పదిమల యమున సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఈ నెలాఖరుకు ప్రేక్షకుల ముందుకు రానుంది . ఈ సందర్భంగా చిత్ర ట్రైలర్ను చిత్రీ యూనిట్ నేడు విడుదల చేసింది.ఈ సందర్భంగా నిర్మాతలు రామకృష్ణ, యమునలు మాట్లాడుతూ”ప్రేక్షకులందరికీ పరిచయం ఉన్న ఆర్టిస్టులతో మేము తీసిన “మిస్ కాళికా మిస్సింగ్” అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి..మా చిత్రం పూర్తి సస్పెన్స్ తో సాగే ఎంటర్టైన్మెంట్ చిత్రం. మునిపెన్నడు చూడని కథనం తో ఈ మూవీ చిత్రీకరణ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. మ్యూజిక్ పరంగా ఈ చిత్రం డెఫినెట్ గా మంచి మార్కులు తెచ్చుకుంటుంది .ఈ చిత్రాన్ని ఈ నెలాఖరు కు ప్రేక్షకులు ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాము” అని అన్నారు .ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ గా వినీత్ చంద్ర, డాలీషా తో పాటు ఎస్తేర్,అజయ్ ఘోష్, బ్రహ్మాజీ ,ఆలీ ,జ్యోతి, నాగ మహేష్, గుండు సుదర్శన్ తదితరులు నటించిన ఈ చిత్రానికి

ఛాయాగ్రహం :శివ దేవరకొండ
మ్యూజిక్ : లీశీడర్ లీ మార్టీ
పి ఆర్ ఓ :వీరబాబు
నిర్మాతలు :రామకృష్ణ, పదిమల యమున
దర్శకత్వం :సత్య ధనేకుల

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775